1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

ఆదివారం | మార్చి 17, 2024 | www.navatelangana.com

## అంగన్వాడీల పోరాట ఫలితమే ఒకపూట బడులు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే అంగన్వాడీ కేంద్రాలకు ఒక పూట బడులు వేసవి సెలవులు ఇవ్వాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, తుమ్మల వీరారెడ్డి జిల్లా అధ్యక్షురాలు పి.నాగమణి కార్యదర్శి బి. పార్వతి వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి, కమిషనర్లకు అన్ని జిల్లా కలెక్టరేట్లలో పెద్ద ఎత్తున ధర్నాలు చేసి నిరంతరం ఆందోళనలు నిర్వహించిన ఫలితంగా ఒక పూట బడులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఐక్యంగా పోరాడిన అంగన్వాడి ఉద్యోగులకు సిఐటియు జేజేలు పలుకుతుందని అన్నారు. మే నెల మొత్తం టీచర్లు ఆయాలకు ఒకేసారి వేసవి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జూన్ 6 వరకు ప్రజావాణి రద్దు

- కలెక్టర్ హరిచందన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని ఈనెల 18 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసే వరకు జూన్ 6, వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లా ప్రజలు ప్రతి సోమవారం వినతులను సమర్పించేందుకు కలెక్టర్ కార్యాలయానికి రావద్దని విజ్ఞప్తి చేశారు .

## ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వాలి

- మిల్లర్లు అందరూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలు పెంచాలి
- విలేకర్ల సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ -మిర్యాలగూడ

సన్న రకం ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ కారణంగా వరి పంట సగానికి తక్కువ సాగు చేశారని పంట కూడా కొంత మేరకే వచ్చిందని తెలిపారు. వచ్చిన పంటకు సరైన ధర ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సన్న రకం ధాన్యానికి గిట్టుబాటు ధర ఇచ్చి న్యాయం చేయాలన్నారు. మిల్లరలందరు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ధాన్యానికి మంచి ధర వచ్చేలా అధికారులు, మంత్రులు చొరవ చూపాలని కోరారు. నీళ్ల లేక చెరువులు, కుంటలు ఎండిపోయానని, భూగర్భ జలాలు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలన్నారు. మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి చెరువుల కుంటలు నింపాలన్నారు. కూలీలకు ఉపాధి లేక వలసలు పోతున్నారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయం



నవతెలంగాణ-శాలిగౌరారం

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందిన మేడి అంజమ్మ కు మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రం లో కాంగ్రెస్ కు అధ్యధికంగా సీట్లు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్, నాయకులు మంగదుడ్ల శ్రీనివాస్ యాదవ్,బెల్లి వీరభద్రం,భూపతి వెంకన్న దేవరకొండ జయరాజ్, దేవరకొండ శంకర్, రావర్తి వెంకటేష్,మేడి నాగరాజు, వేముల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిముల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ముస్లిముల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. రంజాన్ మాస ఉపవాసాల్లో భాగంగా మొదటి శుక్రవారం పట్టణంలోని ఉస్మానియా మజీద్ లో ఇఫ్తార్ విందు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్రమైనదని, భక్తి శ్రద్ధలతో గడపాలని కోరారు. అలాగే పట్టణంలో ఉన్న ప్రతి మసీదుకు ప్రత్యక్షంగా వెళ్లి మసీదు కమిటీ సభ్యులకు ముస్లిం సోదరులకు కలుస్తానన్నారు. అనంతరం ఉస్మానియా మస్జిద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు.

## పారదర్శకంగా గొర్లు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-మునుగోడు

ప్రభుత్వ నుండి అందించే పథకాలలో రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా పథకాలను ప్రజలకు అందించాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి గొర్రెల పంపిణీ ఎంపికలలో అర్హులైన లబ్దిదారులకు అందించకుండా అనుకూలమైన వారికే అందించాలని దురుద్దేశంతో కొంతమంది నాయకులు అర్హులైన లబ్దిదారుల పేర్లు పక్కన పెడుతున్నారన్నారు. అనుకున్న వారి పేర్లను ఎంపిక చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి గొర్రెలను అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## మోగిన ఎన్నికల నగారా



- ఏప్రిల్ 18 న నోటిఫికేషన్ 25న నామినేషన్ చివరి తేదీ
- 26న పరిశీలన.... 29 న ఉపసంహరణ
- మే 13న పోలింగ్.. జూన్ 4న కౌంటింగ్

నవతెలంగాణ- మిర్యాలగూడ

దేశవ్యాప్తంగా ఎన్నికల నగారా మోగింది. తెలంగాణలోని 17 పార్లమెంటు స్థానాలకు తోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు షెడ్యూల్ విడుదల చేశారు. శనివారం ఢిల్లీలో ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేయగా ఏడు విడుదల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో అసెంబ్లీ పార్లమెంటు కలుపుకొని నాలుగో విడతలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించనున్నారు. తెలంగాణలోని 17 పార్లమెంటు స్థానాలకు షెడ్యూల్ విడుదల కాగా ఏప్రిల్ 18 న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆరోజు నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 26వ తేదీన పరిశీలన, 29వ తేదీ వరకు ఉపశమరణ గడువు విధించారు. అప్పటినుంచి మే 11వ తేదీ వరకు ప్రచారం నిర్వహించాలి. మే 13న తెలంగాణలో అన్ని పార్లమెంటు స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు ప్రకటించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ భువనగిరి పార్లమెంటు స్థానాలకు ఈ షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతున్నాయి. నల్గొండ పార్లమెంట్ స్థానంలో 7 నల్గొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. భువనగిరి పార్లమెంట్ పరిధిలో భువనగిరి, ఆలేరు, మునుగోడు, నకిరేకల్, తుంగతుర్తి, జనగామ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలు ఉన్నాయి.

**ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు**

| నియోజకవర్గం | పురుషులు | మహిళలు | థర్డ్ జెండర్ | మొత్తం |
|---|---|---|---|---|
| దేవరకొండ | 1,31,599 | 1,30,241 | 18 | 2,61,858 |
| నాగార్జునసాగర్ | 1,15,545 | 1,20,229 | 21 | 2,35,795 |
| మిర్యాలగూడ | 1,15,352 | 1,19,956 | 26 | 2,35,334 |
| నల్గొండ | 1,20,556 | 1,27,109 | 57 | 2,47,722 |
| నకిరేకల్ | 1,16,730 | 1,16,554 | 2 | 2,33,286 |
| మునుగోడు | 1,27,547 | 1,28,513 | 3 | 2,56,063 |
| హుజూర్‌నగర్ | 1,21,390 | 1,28,692 | 17 | 2,50,099 |
| కోదాడ | 1,19,295 | 1,25,889 | 17 | 2,45,201 |
| సూర్యాపేట | 1,18,510 | 1,24,422 | 13 | 2,42,945 |
| తుంగతుర్తి | 1,28,240 | 1,29,752 | 7 | 2,57,999 |
| ఆలేరు | 1,16,344 | 1,17,497 | 19 | 2,33,860 |
| భువనగిరి | 1,08,598 | 1,11,358 | 1 | 2,19,957 |



## బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించండి

నవతెలంగాణ-నకిరేకల్

కరెంటు షార్ట్ సర్క్యూట్‌తో అద్దె ఇల్లు దగ్ధమైన పేద కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని తొమ్మిదో వార్డులో నివాసముంటున్న సరికొండ శివ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మంటల్లో దగ్ధమైన సామగ్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివ ఊరూరా తిరుగుతూ జీవనం సాగిస్తున్నాడన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో రూ. రెండు లక్షలు విలువ చేసే నిత్యవసరాలు, ఇంటి సామగ్రి, టీవీ, తదితరాలు దగ్ధమైనట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశీలించిన వారిలో ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వండపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, శ్యామ్ ఉన్నారు.

## 'ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడుతున్న అక్రమార్కులు'

నవతెలంగాణ-చండూరు


చండూరు మండలం, మున్సిపల్ పట్టణంలో ప్రభుత్వ మడిగెలు, వెంచర్ల ద్వారా సంక్రమించిన ప్లాట్లు ఇనాం భూములను, అధికారుల సమన్వయ లోపాలతో అక్రమార్కులు యథేచ్ఛగా కొల్లగొడుతున్నారని గాంధీజీ సేవాసమితి అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్ ఆరోపించారు. శనివారం పట్టణంలో అక్రమార్కుల దోపిడిని కరపత్రాల ద్వారా ప్రజలకు చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను ప్రజల చేతనే కాపాడుకునే ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఎస్ ఉపాధ్యక్షులు ఎండి.రఫీ, వడ్డేపల్లి భాస్కర్ సాగర్, తమ్మడబోయిన్న సైదులు ముదిరాజ్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి పదోతరగతి పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 109 కేంద్రాలు
- హాజరుకానున్న 19,302 మంది విద్యార్థులు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

ఈ నెల18 నుండి ఏప్రిల్ 2 వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. అందుకు జిల్లా అధికారులు సర్వం సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 19,302 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష రాసే వారిలో బాలురు 10 వేల073, బాలికలు 09,229 మంది ఉన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా అధికారులు ఆర్టీసీ బస్సులు నడపనున్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు వైద్య సిబ్బందిని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచేలా చర్య లు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. పరీక్ష సమయంలో జీరాక్స్ సెంటర్లను మూసివేయించనున్నారు. పరీక్షలు ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగుతాయి. మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా ప్రతీ 20 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 6 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహించనున్నాయి. ఒక్కో బృందంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ తోపాటు, ఎంఈఓ , సూపరింటెండెంట్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఉంటారు.



**సిబ్బంది, విద్యార్థులు పాటించాల్సిన నియమాలు**

పరీక్ష సిబ్బంది తప్పనిసరిగా ఫొటో ఐడీకార్డును ధరించాలి, విద్యార్థులు హాల్‌టికెట్‌ను తీసుకుని పరీక్షకు హాజరుకావాలి. జవాబు పత్రంలోని ప్రతీ పేజీపై హాల్‌టికెట్ నంబరు తప్పనిసరిగా రాయాలి.

విద్యార్థులు, సిబ్బంది సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి తీసుకురాకూడదు. పరీక్ష సమయం పూర్తయ్యే వరకు విద్యార్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాన్ని విడిచి వెళ్లకూడదు.

**పరీక్షలకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు**

**డీఈఓ బొల్లారం బిక్షపతి**



పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుదిట్ట చర్యలు తీసుకుంది. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నపత్రాలు తెరిచేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఈసారి పరీక్షలకు 7 పేపర్లకు కుదించారు. అన్ని మండలాల్లో ఎంఈవోల ఫోన్ నెంబర్లను హెల్ప్‌లైన్ నెంబర్లుగా ఏర్పాటుచేశా రు. జిల్లాస్థాయిలో డీఈవో నెంబరు 9849909123 సమాచారం అందజేయవచ్చు. అదేవిధంగా పరీక్షల సహాయ కమిషనర్ ఫోన్ నెంబరు 7989819053ను కూడా అందుబాటులో ఉంచాం. జిల్లా వ్యాప్తంగా 109 పరీక్ష కేంద్రాల్లో 109 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 109మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 1600 మంది ఇన్విజిలేటర్లు, 6 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేశాం.

## కాంగ్రెస్ ,బీజేపీ లోపాయికారి ఒప్పందంలో భాగమే కవిత అరెస్టు










- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండటౌన్

కాంగ్రెస్, బీజేపీ లోపాయికారి ఒప్పందంలో భాగమే కవిత అరెస్టు అని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అరెస్టును ఖండిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో బీఆర్ఎస్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవితను బీజేపీ అరెస్టు చేసిందా.. ఈడీ అరెస్టు చేసిందా .. అని ప్రశ్నించారు. ఈడీ అధికారులు ఎన్నిసార్లు పిలిచినా కూడా కవిత విచారణకు సహకరించిందని తెలిపారు. గతంలో అరెస్టు చేయబోమని సుప్రీం కోర్టుకు నివేదించిన ఈడీ నేడు కవితను ఎలా అరెస్టు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి , కనగల్ ఎంపీపీ కరీం పాషా , రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, కటకం సత్తయ్య గౌడ్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు యామ దయాకర్, గణేష్, పీఏసీఎస్ చైర్మెన్లు వంగాల సహదేవరెడ్డి నాగరత్నం రాజు, కో ఆప్షన్ సభ్యులు జలాలుద్దీన్ రంజిత్ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్, నలగొండ ,తిప్పర్తి కనగల్ మండల అధ్యక్షులు దీప వెంకటరెడ్డి, రవీందర్ రెడ్డి,అయితగోని యాదయ్య, వనపర్తి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

**దేవరకొండ:** లోక్ సభ ఎన్నికల ముందు రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేశారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆరోపించారు. శనివారం కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను ,ప్రముఖ న్యాయవాది గాజుల ఆంజనేయులు పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వెలుగురి వల్లపురెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు,రమావత్ దస్రునాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మాధవరం శ్రీనివాస్‌రావు,గాజుల ఆంజనేయులు,బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,ముక్కమల్ల బాలయ్య,మాధవరం జనార్ధన్ రావు,మునగాల అంజి రెడ్డి,తోటకురి పరమేష్,అరేకంటి రాములు,పల్స వెంకటయ్య,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,రమావత్ తులిసిరాం,రమావత్ రమేష్,రాఘవాచారి, ఎర్ర యాదగిరి,రమావత్ నర్సింహ,సిరసనవాడ శ్రీను,గెలమోని శ్రీను,గొర్ల శ్రీనివాస్ యాదవ్,రంగా రెడ్డి,జయప్రకాష్ నారాయణ,మహమ్మద్ రైస్,సత్తార్,జనీబాబా,వాడిత్య బాలు, బాబా,గొడుగు వెంకటయ్య, శ్రీను,పల్స్ కటంగౌడ్,చెల్లమల్ల విజయ్,బొడ్డుపల్లి మహేందర్,పాత్లవత్ లక్ష్మణ్, పొట్టమధు, ఎర్రవిజయ్, నాగరాజు, జమిర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ :** కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రధాని నరేంద్రమోడీ, అమిత్ షాలు ఈడీ,సీబీఐ సంస్థలను జేబు సంస్థలుగా వాడుకుంటున్నారని, తమ మాట వినని వారిపై ఈ సంస్థలను ఉసిగొల్పుతున్నారని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆరోపించారు. పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి ఎన్టీఆర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడే నిరసన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి,జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, డీసీఎంఎస్ చైర్మెన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, హతీరాం,బాలాజీనాయక్, వీరకోటిరెడ్డి,షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా నాగార్జునసాగర్ టౌన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాచర్ల -హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు,కౌన్సిలర్ హీరే కార్ రమేష్ జి ,చాంద్ బాషా, వీరయ్య , నాగార్జునసాగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూషరాజుల కృష్ణయ్య, చంద్రమౌళి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీ ద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా

- 129279 కేసుల పరిష్కారం
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు



నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాజీకి అర్హమైన కేసులను కక్షిదారులు పరిష్కరించుకొని, తమ విలువైన సమయాన్ని, డబ్బును ఆదాచేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు సూచించారు. శనివారం లోక్ అదాలత్ ను నల్లగొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు ప్రారంభించి మాట్లాడారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల ప్రాంగణములలో జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తునట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 123 సివిల్ కేసులు, 4991 క్రిమినల్ కేసులు, 1,24,165 ప్రిలిటిగేషన్ కేసులను, మొత్తం129279 కేసులు పరిష్కారం కాగా రూ.6,09,31,576 బాధితులకు నష్టపరిహారంగా అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. దీప్తి మొదటి అదనపు జిల్లా జడ్జి బి.తిరుపతి, జి.సంపూర్ణ ఆనంద్, రెండొవ అదనపు జిల్లా జడ్జి, డి దుర్గప్రసాద్, మూడవ అదనపు జిల్లా జడ్జి, కే.కవిత, నాల్గోవ అదనపు జిల్లా జడ్జి, మేజిస్ట్రేట్స్, న్యాయవాద సంఘం అధ్యక్షులు నేతి రఘుపతి, రవి కుమార్, కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ నామినేటెడ్ సభ్యులు, ఇతర న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ-కేతపల్లి

ప్రస్తుత వేసవికాలంలో తాగునీటియొద్దడి నివారణకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలి అని ఎంపీపీ పెరుమాల శేఖర్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం శనివారం సాదాసీదాగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎస్ మధుసూదన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చిన్న బోస్కా మాధవి, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రూ.18 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కోడూరు యల్లయ్య ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందాడు.మృతుని కుటుంబానికి ఏపూర్ గ్రామ పార్టీ కుటుంబ సభ్యుల సహకారంతో రూ.18వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సానబోయిన రజితసుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజుల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు షేక్ బషీరుద్దీన్,ఉపాధ్యక్షులు వీరబోయినన నాగయ్య వార్డు సభ్యులు కారింగుల లింగయ్య, వరికుప్పలహేమలత సైదులు, ఎస్ఎంసీ చైర్మెన్ వరికుప్పల మధుసూదన్, అవిర వెంకన్న, ఆంజనేయులు, నవీల నాగరాజు, గోదల లింగయ్య జలగం లింగయ్య, అక్కెనపల్లి సంతోష్, రేపాని కొండల్ పాల్గొన్నారు.



నవతెలంగాణ 2
సూర్యాపేట
ఆదివారం | మార్చి 17. 2024 | www.navatelangana.com

## 'విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలి'

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల విద్యాధికారి గోపాల్‌రావు అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. జెడ్పీహెచ్ఎస్ చివ్వెంల,జెడ్పీహెచ్ఎస్ తిరుమలగిరిలో పదవ తరగతి పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షాకేంద్రాలలో ఫర్నీచర్, ఎలక్ట్రిసిటీ, తాగునీరు,సీసీ కెమెరాలు మొదలగు అన్ని మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. పరీక్షలు ఈనెల 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12:30 వరకు నిర్వహించబడునని విద్యార్థులు మొదటి రోజు పరీక్షా సమయానికంటే ఒక గంట ముందుగా హాజరుకావాలని సూచించారు.జెడ్పీహెచ్ఎస్ చివ్వెంలకేంద్రంలో 198 మంది విద్యార్థులు,జెడ్పీహెచ్ఎస్ తిరుమలగిరి కేంద్రంలో 114 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటునివారణా టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉచిత గాలికుంటునివారణా టీకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి నాగేంద్రబాబు పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని నల్లబండగూడెం, గుడిబండ, కాపుగల్లు, ఎర్రారం, గణపవరం గ్రామాల్లో ఆవులు, గేదెలకు ఉచిత గాలికుంటు టీకాలేశామన్నారు.అదేవిధంగా ఏప్రిల్ 14 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, మండలవ్యాప్తంగా 5 బృందాలు గ్రామాలలో ఉన్న అన్ని పశువులకు టీకాలు ఉచితంగా వేశామన్నారు.675 పశువులకు టీకాలు వేశామన్నారు. టీకాలు వేసిన తర్వాత భారత్ పోర్టల్‌లో రోజువారి టీకాల వివరాలు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డా సురేంద్ర, పశువైద్యసిబ్బంది వెంకటేశ్వరరావు, ఖాన్,సాయికృష్ణ,శ్రీను, శరత్, హుస్సేన్ రవి, గోపాలమిత్ర శ్రీను ,ప్రసాద్,రైతులు శ్రీకాకుళం శ్రీనివాసచారి,దేషగాని సైదులు, మస్తాన్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ

నవతెలంగాణ-మునగాల

మండలకేంద్రంలోని ట్రినీటి హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం బేతెస్ద మినిస్ట్రీస్ సూర్యాపేట వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్,కరుణశ్రీ పదవతరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు,స్కేళ్లు, ఎరైజర్స్,పెన్సిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు10కి10 శాతం మార్కులు సంపాదించాలని కోరారు.ట్రినీటి హైస్కూల్ పాఠశాలకు 100శాతం ఉత్తీర్ణత సాధించి టీచర్స్‌కు,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రినీటి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ ముల్లంగి జానకి వనజ, ప్రిన్సిపాల్,కరస్పాండెంట్ డా.ముల్లంగి జాకబ్‌రాజు, ఉపాధ్యాయులు కె.వీరస్వామి,సావిత్రి, శిరీష, పాల్గొన్నారు.

## తుంగతుర్తి సీఐకి శుభాకాంక్షలు తెలిపిన జయపాల్‌నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డి. శ్రీనునాయక్‌ను ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జయపాల్‌నాయక్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ దళిత, గిరిజన హక్కులను కాపాడాలని,దళిత గిరిజన మహిళలపై దాడులను, అత్యాచారాలను అరికట్టాలన్నారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అజ్మీర,నారాయణ,కిట్టు నాయక్, లాలూనాయక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలో మెడికల్ విద్యార్థి పిడమర్తి రంజిత్ ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థికి కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని ముత్తవరపు పాండు రంగారావు ఇంట్లో జరిగిన కమ్మ సామాజికవర్గ సమావేశంలో మాజీ మంత్రి, కమ్మ సామాజిక వర్గ పెద్దలు వీరేపల్లి లక్ష్మీనారాయణరావు పంపించిన రూ.లక్ష చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెద్దనాటి వెంకటేశ్వరరావు,పెద్దలు రావిళ్ళ సీతారామయ్య, మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ డీసీసీబీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, ఆ సేవా సమితి ప్రధాన కార్యదర్శి వేమూరి సురేష్, ట్రెజరర్ పోటు రంగారావు, ఉపాధ్యక్షులు మార్తి మాధవరావు, కార్యదర్శి కనగాల నాగేశ్వరరావు, గంటా సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఉపాధికూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలి

నవతెలంగాణ-గరిడేపల్లి

ఉపాధికూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్కే.యాకుబ్ డిమాండ్‌చేశారు.శనివారం మండలపరిధిలోని రాయినిగూడెం గ్రామంలో కూలీలు చేస్తున్న ఉపాధిపనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కూలీ లకు 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో మన రాష్ట్రంలో క్యూబిక్ మీటర్ల చొప్పున ఇవ్వడం సరికాదన్నారు. మహాత్మాగాంధీ పేరుతో తెచ్చిన ఈ చట్టాన్ని ప్రభుత్వాన్ని నీరుగార్చేందుకు యత్నిస్తుందన్నారు.50 ఏండ్లు నిండిన కూలీలందరికీ పింఛన్ ఇవ్వాలని కోరారు.పనిచేసే దగ్గర మంచినీటిసౌకర్యం, టెంట్‌సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆకుల వెంకన్న, కోల నాగమణి, గుండు వెంకటేశ్వర్లు, నీలమ్మ, రాయిరాల శ్రీను,మీసాల మట్టయ్య,మాజీ సర్పంచ్ కవిత,రాధా తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందిన మనం విలేకరి పులిమామిడి మల్లేష్ కుమారుడు పులిమామిడి రవికాంత్, ఉమారాణీ వివాహానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్‌జుమ్మిలాల్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మార్కెట్ మాజీ చైర్మెన్ అశోక్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీ రాజయ్య, మాజీ వైస్ఎంపీపీ సుంకరిజనార్దన్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, జితేందర్, గిలకత్తుల రాముగౌడ్, తుంగతుర్తి నియోజకవర్గ మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, నాయకులు ఫతేపురం సుధాకర్, వార్తా విలేకరి శ్రీనివాస్, మోహన్ పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమ పోరాటాలతోనే కులగణన జీవో జారీ

నవతెలంగాణ-తిరుమలగిరి

బీసీ ఉద్యమ పోరాటాలతోనే కులగణన జీవో జారీ అయ్యిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, కొత్తగట్టు మల్లయ్య, వంగరి బ్రహ్మం అన్నారు.చట్టసభల్లో బీసీలకు వాటా కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నుండి ప్రస్తుతం తిరుమలగిరి మండల కేంద్రానికి మహా పాదయాత్ర చేరుకుంది.ఈ యాత్ర సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గ్రామమైన ఖిలాశాపూర్ చేరుకొని యాత్ర ముగింపు సభ ఏర్పాటు చేశారు.యాత్రకు వారు స్వాగతం పలికి మాట్లాడారు.రాష్ట్రంలోగాని, దేశంలో అత్యధిక జనాభా కలిగినటువంటి బీసీలకు విద్యా ,ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక, రంగాలతో పాటు వివిధ రంగాలలో వాటా కల్పించాలని కోరుతూ, ప్రభుత్వాలకు కనువిప్పు కలిగించాలన్న ఆలోచనతో బహుజనులలో ఓటు, రాజకీయ చైతన్యాన్ని కల్పించడం కోసం ఈ పాదయాత్ర చేపడుతున్నామన్నారు.ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించి, తగిన రాజకీయ గౌరవం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ, బీసీసంక్షేమ సంఘం నాయకులు సాయి నరేందర్,బత్తుల సిద్దేశ్వర్, మేకపోతులనరేంద్రగౌడ్, వనజ, వెలుగు వనిత,పర్వత సతీష్‌కుమార్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోరేసిన వారిపై చర్య తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ప్రభుత్వ స్కూల్ ప్రహరీ వెంట ఉన్న బోరు వెంట మరో బోరు వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు శనివారం పంచాయతీ కార్యదర్శి శ్వేతకు ఫిర్యాదు చేశారు.అధికారులు ఎంత చెప్పినా వినకుండా తన ఇష్టానుసారంగా బోరు వేయడం సరికాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్రమంగా వేసిన బోర్‌ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పుల్లూరి దుర్గయ్య,పడిశాల లచ్చయ్య, వెంకయ్య, ఉపేందర్,శ్రీకాంత్, నాగరాజు, గురవయ్యసురేష్, స్వామి, సింహాద్రి, వినయ్, సందీప్, అంజి పాల్గొన్నారు.

# అంబేద్కర్ వ్యక్తి కాదు.. మహోన్నతమైన శక్తి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

అంబేద్కర్ వ్యక్తి కాదని.. ఒక మహోన్నతమైన శక్తి అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ సృష్టికర్త,న్యాయ కోవిదుడు,రాజ్యాంగం ద్వారా దేశానికి దశ దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.శనివారం మండలకేంద్రంలో కోటి రూపాయలతో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ మేరకు అంటరానితనం,అసమానతలు,వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడన్నారు.కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు అన్నారు.ఆయన అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి,రక్షణ,నివాసం,భావ ప్రకటనకు సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన వ్యక్తి అని కొనియాడారు.సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్‌ను ప్రపంచ దేశాలు,ఐక్యరాజ్య సమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్‌గా గుర్తించారని తెలిపారు.నేటి యువత ఆయన్ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల అధ్యక్షులు



దొంగరి గోవర్ధన్,తహసీల్దార్ రమణారెడ్డి,ఎంపీఓ భీమ్‌సింగ్ నాయక్,గ్రామఅధ్యక్షులు ఉప్పులరాంబాబు,పంచాయతీరాజ్ డీఈ కొండయ్య,ఏఈ రాంబాబు,కాంట్రాక్టర్ రాము పాల్గొన్నారు.

## 'రాజీమార్గమే రాజమార్గం'

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్ అన్నారు.పట్టణంలోని మున్సిపాలిటీలో మెగాలోక్‌అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజీమార్గం అన్ని వివాదాలకు చక్కటి పరిష్కారమన్నారు.కేసులలో ఉన్న ఇరుపక్షాలు కూర్చొని చర్చించుకుని ఒక నిర్ణయానికి వచ్చినట్టయితే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయన్నారు. కోపాలు, కక్షలు ఉండవన్నారు.జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవుతాయన్నారు. త్వరితగతన కక్షిదారుల కేసులు పరిష్కారమవుతాయన్నారు. మెగా లోక్‌అదాలతో సివిల్‌కేసులలో రూ.4,95,000 జరిమానాలు విధించామన్నారు. యాక్సిడెంట్ కేసులు 1,95,000 బ్యాంకు కేసులలో 7000 పరిష్కారమయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సత్యనారాయణ, కాల్వ శ్రీనివాసరావు, కమతం నాగార్జున ,జీపీ, బొబ్బ కోటిరెడ్డి,ఉప్పల గోపాల కృష్ణమూర్తి, జట్టుకొండ సత్యనారాయణ, నట్టే సత్యనారాయణ, పెడమర్తి చంద్రయ్య, నారాయణరెడ్డి,కోలా రమాదేవి ,ప్రదీప్తి,చక్రాల వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.




# కమ్యూనిస్టుననే ఇబ్బందులకు గురి చేస్తున్నారు

నవతెలంగాణ-కోదాడరూరల్

కమ్యూనిస్టుననే అధికార పార్టీ నాయకులు, అధికారులు నాపై ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీపీఐ అనంతగిరి మండలం శాంతినగర్ కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కమ్యూనిస్టుననే నాపై అధికార పార్టీ నాయకులు అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు.ఇటీవల సర్పంచ్‌గా ఉన్నప్పుడు నిధులు దుర్వినియోగం చేశానని నాపై అబాండాలు వేశారన్నారు. ఇప్పుడు నా ఇల్లు కూల్చి వేస్తున్నానన్నారు.తన నివాసాన్ని తహసీల్దార్ పూర్తిగా కూల్చి వేయడానికి ప్రయత్నం చేశారని ఆరోపించారు. దీంతో ఆయన వర్గీయులు ఇంటి ముందు ఆందోళన చేశారు.శాంతినగర్ గ్రామం గుండా 365ఏ జాతీయ రహదారి విస్తరణ సందర్భంగా తన ఇంటికి కొంత భాగం అధికారులు మార్క్ చేశారన్నారు.అంతవరకు ఇంటిని కూలగొట్టి రహదారికి ఇస్తానని తెలిపారు. కాగా తహసీల్దార్ పూర్తిగా ఇంటిని జేసీబీతో పెకిలించడంతో ఇల్లు మొత్తం కదిలిందన్నారు.ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు,ఆర్డీవో సూర్యనారాయణ సంఘటనా స్థలానికి వచ్చారు.

**ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే ఇంటిని కూల్చడానికి వెళ్లాం**
**తహసీల్దార్ రవికుమార్**



రోడ్డు పనుల విస్తరణలను భాగంగా..ప్రభుత్వ నిబంధన ప్రకారం పై అధికారుల ఆదేశాల మేరకే ఇంటిని కూల్చడానికి వెళ్లాం. సదరు కృష్ణారెడ్డి కావాలని తనపై ఆరోపణలు చేస్తున్నారు.మార్క్ వరకు కూల్చుకునేందుకు చాలా సమయమిచ్చినా కూల్చలేదు. మళ్లీ ఇప్పుడు మార్కు వరకు కూల్చేందుకు వెళితే వాదనకు దిగుతున్నాడు.అతనిపై నాకు వ్యక్తిగత కక్ష లేదు.

### మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని
# ఇంటికి నిప్పంటించిన కొడుకు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని తన తల్లిపై దాడికి యత్నంచి తల్లి తప్పించుకోవడంతో తల్లి బట్టలకు నిప్పంటించి ఇండ్లు తగలబెట్టిన సంఘటన మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...గ్రామానికి చెందిన చిలుకూరి బాలయ్య ఉప్పలమ్మల ఏకైక కుమారుడు విక్రమ్ ఆటో నడుపుకుంటూ మద్యానికి బానిసయ్యాడు.తరుచూ తల్లిదండ్రులను డబ్బుల కోసం వేధించేవాడు.రెండు రోజులుగా తన తల్లిని మద్యం కోసం డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నాడు.శనివారం తల్లి ఉప్పలమ్మను డబ్బులు ఇవ్వాలంటూ దాడికి యత్నించగా తప్పించుకున్నది. ఆ కోపంతో మద్యం మత్తులో ఉన్న విక్రం తన ఇంట్లోని బీరువాలో తల్లి బట్టలను తీసి తగలబెట్టాడు. ఆ మంటలు కాస్త ఇంటికి అంటుకొని ఇంట్లో సామాన్లతో పాటు బట్టలు పూర్తిగా కాలిపోయాయి.చుట్టుపక్కల వారు మంటలను ఆర్పేందుకు రాగా 'నాఇండ్లు...నా ఇష్టం తగలబెట్టుకుంటా.. ఏమైనా చేసుకుంటాను' మీరెవ్వరంటూ బెదిరించాడు.చివరకు ఫైరింజన్ సహకారంతో మంటలు ఆర్పారు. అప్పటికే ఇండ్లు దాదాపు కాలి గోడలు స్లాబ్ పగుళ్లు ఏర్పడ్డాయి.ఇంటి నుండి మంటలు రావడంతో విక్రం అక్కడి నుండి పరారయ్యాడు.



# బీఆర్ఎస్‌ను భయభ్రాంతులకు గురి చేసేందుకే కవిత అక్రమ అరెస్టు

నవతెలంగాణ-సూర్యాపేట

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసేందుకు కాంగ్రెస్,బీజేపీలు ఒక్కటై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం దుర్మార్గమని, యావత్ తెలంగాణ దీన్ని తీవ్రంగా ఖండిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్ అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ శనివారం స్థానిక తెలంగాణతల్లివిగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాసారోకోలో మాట్లాడారు.పకడ్బందీ ప్లాన్‌తో బీజేపీ, కాంగ్రెస్‌లు ఒక్కటై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేశారన్నారు.తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది మహిళలను చైతన్యపరిచిన కవితను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడిభిక్షం, పార్టీ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, నాయకులు సుంకరి రమేష్, ఆకుల లవకుశ, బంటు చొక్కాయ, గుండగాని నాగభూషణం, అనిల్‌రెడ్డి, షేక్‌సయ్యద్, షకీల్, శ్రావణ్, మహిళా నాయకురాలు సల్మాకరుణశ్రీ,అంజమ్మమల్లేశ్వరి పాల్గొన్నారు.

**చివ్వెంల:** ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు జూలకంటి సుధాకర్‌రెడ్డి అన్నారు.కవిత అక్రమ అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున ఖమ్మం -సూర్యాపేట రహదారిపై బైఠాయించాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం సీబీఐ, ఈడీ లాంటి రాజ్యాంగ సంస్థలన్నింటినీ తమ రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి తమ జేబు సంస్థలుగా మార్చుకున్నాయని ఆరోపించారు. గతంలో సీబీఐ,ఈడీ లాంటి కేసులు ఉన్న వారు బీజేపీలో చేరితే ఉన్న కేసులన్నింటినీ రద్దు చేసి తమ పార్టీలో చేర్చుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ధరావత్ బాబునాయక్,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రావిచెట్టుసత్యం, బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు భూక్యా నాగునాయక్, అనిల్‌నాయక్, పల్లెటి నాగయ్య,ఉట్కూరి సైదులు, దస్తగిరి, సైదులు,ఖాశీం,రాజు,ఎర్రబెల నగేష్, అంజిరెడ్డి, మోహన్,మున్నసైదులు,రాములు, నాగేందర్, లచ్చయ్య పాల్గొన్నారు.

**మునగాల:** ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్,మండల అధ్యక్షులు తొగరు రమేష్,మునగాల, ఆకుపాముల, తాడువాయి సింగిల్‌విండో చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ,వల్లపురెడ్డి రామిరెడ్డి, తొగరు సీతారాములు, మండల కార్యదర్శి ఎలక వెంకటరెడ్డి, నాయకులు కోల ఉపేందర్, లక్యానాయక్, ఉడుం కృష్ణ, ఎల్పి రామయ్య,గన్నా నర్సింహారావు, ఎల్.నాగబాబు పాల్గొన్నారు.

**కోదాడరూరల్ :** పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెజవాడశ్రవణ్, తాళ్లూరి శ్రీనివాస్, మామిడి రామారావు, శెట్టిసురేష్‌నాయుడు, అల్వాల వెంకట్, కొమరగిరి గోపాలకృష్ణ, ములుగురి నాగరాజు, పిట్టల భాగ్యమ్మ, గంధం పాండు, కార్ల సుందర్‌బాబు, అక్కినపల్లి జానకి, రామాచారి, మాజీ సర్పంచ్ కోటేష్ పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దంతాలపల్లి-సూర్యాపేట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్న మల్లయ్యయాదవ్, ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి, ఎంపీటీసీలు గాడిదల రజిత లింగరాజు, నరేష్, బీఆర్ఎస్ నాయకులు బత్తుల విద్యాసాగర్, కనకటి మహేష్, బత్తులవిజయ్, తాడూరి సైదులు, పులుసు లింగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేటలో..

## టెన్త్ విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని గుంజలూరు గ్రామవాస్తవ్యులు తండ నర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె బత్తిన మైబూబ, నర్సయ్య మనువడు ప్రభుత్వ ఉపాధ్యాయులు బత్తిన శ్రీనివాస్ పదేండ్లుగా విద్యార్థుల విద్యాభివృద్ధికి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ విశేష సేవలందిస్తున్నారు.శనివారం గుంజలూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ దాతల సహకారాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు మల్సూర్, సైదా, శ్రీవాణి, జ్యోతి, గ్రామస్తులు అంజయ్య, రమేష్,రమేష్, పాల్గొన్నారు.

## 'గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం'

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయమని మండల పరిధిలోని దూపహాడ్ గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు అన్నారు.శనివారం గ్రామంలో సీసీ రోడ్డు పనులను మాజీ జెడ్పీటీసీ కోటేశ్వరరావుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు.పనులు సకాలంలో నాణ్యతతో నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆర్తి కేశయ్య, దొంగరి వెంకన్న, సైదులు,రవి, నవీన్, మధు, ప్రవీణ్, శ్రీను, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ నిధులతో విద్యుత్ లైను మళ్లింపు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలపరిధిలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో విద్యుత్ 11కేవీ లైన్ ఇండ్లపై నుండి, పాఠశాల పైనుండి వెళ్తుతుండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి ప్రత్యేక నిధులతో శనివారం విద్యుత్ లైన్ మళ్లింపు కార్యక్రమం చేపట్టారు. ఎన్నో ఏండ్లుగా ఎందరో పాలకులకు తమ బీసీ,ఎస్సీ కాలనీలలో ఇండ్లపై ఉన్న విద్యుత్ లైన్ సమస్యలను చెప్పినా పట్టించుకోలేదన్నారు.మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి సహకారంతో ఆరు లక్షల రూపాయల నిధులతో ఇండ్లపై ఉన్న 11 కేవీవిద్యుత్ లైన్ సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వ వెంట మళ్లించారన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇరుగు మనీషామధుకర్, ఫాతిమా ఫయాజ్,మందడి రాఘవరెడ్డి, మల్లారెడ్డి, ఇరుగు లచ్చయ్య, వెంకన్న, భిక్షం పాల్గొన్నారు.



## పిల్లల ఆరోగ్య రక్షణ కోసమే పోషణ్ పక్వాడ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పిల్లల ఆరోగ్య రక్షణ కొరకే పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సీడీపీఓ కిరణ్మయి అన్నారు.మండలకేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం-2లో శనివారం సూర్యాపేట అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పోషక విలువలు అధికంగా ఉన్న చిరుధాన్యాలైన కొర్రలు, అరికలు, జొన్నలు, సజ్జలు, రాగులు, కుసుమలు, అండ్రు కొర్రలు తదితర తృణధాన్యాలతో 30 రకాల పదార్థాలను తయారుచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికార సంస్థ డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య సూపర్వైజర్ వెంకటమ్మ, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎల్.కృష్ణ, అర్బన్ ప్రాజెక్టు ఝాన్సీ, అంగన్వాడీ టీచర్స్ భాస్కరమ్మ, సుజాత, జానీబేగం, మంజుల, ఊర్మిళ, విజయ, లలిత, అంగన్వాడీ టీచర్లు,ఎస్ఎఫ్ఐ తేజస్విని, జండర్‌స్పెషలిస్టు వినోద్,ఎన్.భవ్య తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోదాడరూరల్

నడిగూడెం మండలకేంద్రంలో ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి,జెడ్పీటీసీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు జెడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు,ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ శనివారం శంకుస్థాపన చేశారు.నడిగూడెం మండలకేంద్రంలో గల కస్తూర్బా స్కూల్ సెంటర్ నుండి మెయిన్‌రోడ్డు పోలీస్‌స్టేషన్ వరకు సీసీరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వెంకటరెడ్డి, కాసాని వెంకన్న, గుండు విజయరామారావు, నాగవరపు రాము,కాసాని శివకృష్ణ,పల్లపు తిరుమలి, గుంజ తిరుమలేశ్, బాణాల సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

## అర్వపల్లి ఎస్ఐగా యాకుబ్

నవతెలంగాణ-అర్వపల్లి



అర్వపల్లి నూతన ఎస్ఐగా ఎస్కే యాకుబ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.సూర్యాపేట టూ టౌన్ ఎస్ఐ ఎస్కే యాకుబ్ బదిలీపై అర్వపల్లికి రాగా ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై మహేంద్రనాథ్ బదిలీపై సూర్యాపేటకు వెళ్లారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.ప్రజలు గ్రామాల్లో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం అందజేయాలన్నారు.

## దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మందడి మహేందర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న ఎంపీహెచ్ఈఓ చంద్రశేఖరరాజు వారి తల్లిదండ్రులు తంగెళ్ల వెంకటలక్ష్మమ్మ, లక్ష్మణరాజుల పేర మండలంలోని 11 పాఠశాలలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు 325 మందికి ఉచితంగా పరీక్షాప్యాడ్లు, పెన్నులు, పౌచ్‌లను అందజేశారు.అనంతరం చంద్రశేఖరరాజును సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవి, పాఠశాలల హెచ్ఎంలు, మండల నోడల్ ఆఫీసర్ వస్రాంనాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.ప్రమీల, కేజీబీవీ ప్రత్యేకాధికారి ఆసియా, జబీన్, జమాల్, షరీఫ్, సంధ్యారాణి పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద కమ్మ కులస్తులకు ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పూనుకోవడం అభినందనీయమని రావులపల్లి ప్రసాద్,సుంకర క్రాంతికుమార్ అన్నారు.శనివారం నేరేడుచర్లలో కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నేరేడుచర్ల కమ్మ బంధువుల సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఉన్న కమ్మ కులస్తులు కులంలో పెద్దవారే తప్ప ఆర్థికంగా పేదవారు ఎంతోమంది ఉన్నారని, ఆ విషయాన్ని గుర్తించి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో కుంకు శ్రీనివాస్,అల్లు నాగభూషణం,యారవసురేష్,చిట్టిబాబు,రవి,అరబండ కిరణ్,సుంకరి ప్రదీప్తి,నారాయణ, నాగండ్ల వెంకటేశ్వరరావు, తిరుపతమ్మసుబ్బారావు,పూర్ణ, శ్రీకాంత్, కుంకు మోహన్‌రావు, రావులపల్లి రోశయ్య,అల్లు శేఖర్, మాలాద్రి,నాగవేణి,భారతి, తదితరులు ఉన్నారు.

## సైలెన్సర్లు మార్చితే చట్ట ప్రకారం చర్యలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు మార్చితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు.శనివారం పట్టణంలో విపరీతమైన శబ్దాలు చేసుకుంటూ వెళుతున్న ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి వాహనాలను పట్టుకున్నారు.వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సైలెన్సర్లను తొలగించి వాహనాలను సీజ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ ఖయ్యూం, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగునీటి కాలువ సమస్య పరిష్కారం

నవతెలంగాణ-మోత్కూర్

మున్సిపల్ కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాల ఎదురుగా ఉన్న మురుగునీటి కాలువ సమస్య పరిష్కారమైందని మోత్కూర్ కు చెందిన ఆది సంపత్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వర్షాలు వచ్చినప్పుడు పైన ఉన్న కాలనీలో నీళ్ల కిందికి రావడం వల్ల మురుగునీరు మా ఇంటి చుట్టూ ఉండడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడ్డామని, గత ప్రభుత్వంలో ఉన్న నాయకులకు అధికారులకు ఎన్నోసార్లు మా సమస్యను పరిష్కరించాలని విన్నవించినా ఎవరు పట్టించుకోలేదన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చాక నాయకులకు అధికారులకు తమ సమస్యలు విన్నవించడంతో వెంటనే స్పందించారని తెలిపారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో మురుగు కాలువ నిర్మాణ పనులు మొదటు పెట్టి సమస్యను పరిష్కరించారని తెలిపారు.

## మెడికల్ కాలేజీ,100పడకల ఆస్పత్రి స్థల పరిశీలన

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



మండలంలోని మల్లాపురంలో మెడికల్ కాలేజీ,100పడకల ఆస్పత్రి స్థలాన్ని శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్‌పర్సన్ సుధా హేమేంధర్ గౌడ్, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ గౌడ్, బబ్బురి శ్రీధర్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ భరత్ గౌడ్, సుబ్బురు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నగారా

- పోలింగ్ మే 13 ఫలితాలు జూన్ 4
- పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్స్ తొలగింపు
- నాలుగు పార్టీల మధ్యనే పోటీ

నవతెలంగాణ-భువనగిరి



సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల నగారా మోగడంతో వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలోకి సిద్ధమవుతున్నాయి. ఎన్నికల గెజిట్ తేదీ ఏప్రిల్ 18న ప్రకటించనున్నారు 25న నామినేషన్ స్వీకరణ ,26న నామినేషన్ల పరిశీలన 29 ఉపసంహరణ జరగనున్నది. పోలింగ్ మే 13 ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన ఫలితాలు ప్రకటించనున్నారు . ముందస్తుగానే కొన్ని పార్టీలు ప్రచారంలో ఉన్నప్పటికీ ఎన్నికల ప్రకటన తర్వాత క్షేత్రస్థాయిలో ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు.ఎన్నికలలో ప్రవాహం జరగకుండా ముందస్తుగా వారం రోజులుగా జాతీయ రహదారులపై వాహనాల పరిశీలన కు శ్రీకారం చుట్టారు.

**పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, కటౌట్స్ తొలగింపు**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీలో తమ తమ సిబ్బందితో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలను, , కటౌట్స్, యుద్ధ ప్రతిపాదికన తొలగిస్తున్నారు. వాల్ రైటింగ్ లపై సున్నం వేస్తున్నారు.

**అయారాం గయారాం**

ఎన్నికల నగారా మోగడంతో వ్యక్తులుగా లబ్ది పొందడానికి పలువురు ఒక పార్టీ నుండి మరొక పార్టీకి వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. అందుకోసం నజరాణాలు ఇతర డిమాండ్లు చేస్తున్నారు. నాయకులు కింది స్థాయి చేయడానికి తెలవకుండా పార్టీలు మారుతుండడంతో వారు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. తమ భవిష్యత్తు ఏమిటో అర్థం కావడం లేదు. సిద్ధాంతాల మీద నిలబడి ఉండాలని లేక ప్రస్తుత పరిస్థితుల అనుగుణంగా పార్టీలు మారాలనా, వద్దా అనే ఆలోచనలో పడిపోతున్నారు. జిల్లాలోబీఆర్ఎస్ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ లోకి చేరనున్నారు. బీజేపీలో మొదటి నుండి పనిచేస్తున్న నాయకులు కొందరు పార్టీలో మొదటి నుండి పని చేసిన వ్యక్తులకు కాకుండా సిద్ధాంతాలు లేని వ్యక్తులకు, వ్యక్తిగత ప్రభావము, లేక ధన బలం ఉన్న వాళ్ళకి టికెట్ ఇవ్వడంతో అసంతృప్తిగా ఉన్నారు.

**నాలుగు పార్టీల మధ్యనే పోటీ**

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం) మధ్యనే పోటీ నెలకొన్నది. బీజేపీ ఇప్పటికే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ప్రకటించారు. సీపీఐ(ఎం) నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య శుక్రవారం నాడే ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరు అనేది పోటాపోటీగా నడుస్తున్నది. ఇటీవల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన పైళ్ల శేఖర్ రెడ్డి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా వస్తున్నారని ప్రకటనలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రస్తుత ఎమ్మెల్యేగా గెలిచిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆయన రాకను తీవ్రంగా అడ్డుకుంటున్నారు. పోచంపల్లి లో ఇటీవల ఆయనకు వ్యతిరేకంగా ప్రకటన చేశారు. కుంభం వ్యతిరేకంగా ఉన్నవారు శనివారం ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరి పేరు ప్రకటించినా తమ పూర్తిగా పనిచేస్తామని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు**

జిల్లాలో సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను ను గుర్తించి అందుకు అవసరమైన రక్షణ సిబ్బందిని నియమించనున్నారు. రెవెన్యూ పోలీస్ శాఖల మధ్య సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై చర్చ జరిగినట్లు తెలిసింది.

# గోవర్ధనగిరి దారునిగా యాదగిరీశుడు

- సింహ వాహనంపై పై ఊరేగింపు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం లక్ష్మీ నరసింహ స్వామిని గోవర్ధనగిరి దారిగా అలంకరించి తిరుమల వీధిలో ఊరేగించారు. బృందావనంలో నిర్వహించిన గోపూజ ఉత్సవాలను సహించలేని ఇంద్రుడు దానిని బంగపరిచి అల్ల కల్లోలం చేసేందుకు కుంభ ద్రోణ వర్షాలను కురిపించాడు. గో బృందం అంతా శ్రీకృష్ణుని వద్దకు చేరి ప్రార్థించగా ఇంద్రుని గుణపాఠం చెప్పి గర్వాన్ని తొలగించదలచి చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని పైకి ఎత్తి గోవులను గోప బాలలందరినీ పర్వతం కిందికి రప్పించి సంరక్షించిన తీరు గోవర్ధనగిరి ప్రత్యేకత అని అర్చకులు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం లక్ష్మీనంసింహస్వామి సింహవాహనం పై ఊరేగి భక్తులకు దర్శనం కలిగించాడు.ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డి, అనువంశిక ధర్మకర్త నర్సింహ హమూర్తి, ఏఈఓ గజ్వేల్ రఘు సూ పర్డెంట్లు అధికారులు పాల్గొన్నారు లికొనసాగుతున్న సాంస్కృతిక ఉత్సవాలులి బ్రహ్మోత్సవాలు భాగంగా కొండ పైన నిర్వహిస్తున్న సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. శనివారం హైదరాబాద్‌కు చెందిన సాయి శ్రీనివాస భజన మండలితో భజన కార్యక్రమం ,వింజమూరి విజయకుమార్ ఆచార్యులతో నరసింహతత్వంపై ఉపన్యాసం చేపట్టారు.సాయంత్రం శ్రీమతి భ్రమరాంబతో భక్తి సంగీతం కుమారి నాగదుర్గతో కూచిపూడి నృత్యం నిర్వహించారు.



## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్ హనుమంతు కె జెండగే

నవతెలంగాణ-భువనగిరి

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం 3.00 గంటలకు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24, 48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు,బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదు లను పరిష్కరి ంచాలని, అలాగే సి విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎంసీసీ టీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోం, నోడల్ అధికారులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# కవిత అరెస్టుపై నిరసన

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి

కవిత అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా కవితను అరెస్టు చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలను దృష్టి మరల్చడానికి ఇలాంటి ఎత్తుగడలు వేస్తాడని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్లకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , ఆలేరు మాజీ శాసనసభ సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్‌లు మాట్లాడుతూ బీజేపీ కాంగ్రెస్‌తో రాష్ట్రంలో కుమ్మక్కై పనిచేస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎండబోయిన ఆంజనేయులు ,జడ్పీటీసీ బీరు మల్లయ్య , హరిశంకర్ ,పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ , జనగాం పాండు , తుమ్మల వెంకటరెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్ దిడ్డి కాడి భగత్, నాయకులు మొగుల శ్రీనివాస్, ఎట్టబోయిన గోపాల్ , సిద్దుల పద్మ, రత్నపురం పద్మ మమత, మిర్యాల శ్రీనివాస్, సందెల సుధాకర్, నక్కల చిరంజీవి, సుభాష్, సూరజ్, అజయ్ పాల్గొన్నారు.

**ఆలేరుటౌన్ :** నిజామాబాద్ మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ, కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆలేరు బీర్ఎస్ మండల ,పట్టణ అధ్యక్షులు,పుట్ట మల్లేష్ గౌడ్,గంగుల శ్రీనివాస్ యాదవ్ అధ్యర్యంలో శనివారం పట్టణంలో హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పోరెడ్డి శ్రీనివాస్, ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్లు రాయపురం నరసింహులు, ఎర్ర దయామని దేవదానం,కందుల శ్రీకాంత్,మాజీ సర్పంచ్లు చింతకింది మురళి, బక్క రాంప్రసాద్,కోటగిరి పండరి,మాజీ ఎంపీటీసీ బింగి రవి, మామిడాల ఆంజనేయులు, బాకీ ఆనందం, మదని పిలిప్స్,కొలుపుల హరినాథ్,కందుల రమన్న, కందుల శంకర్, పత్తి వెంకటేష్, కుండే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడం ముమ్మాటికీ రాజకీయ కుట్రలో భాగమేనని బీఆర్ఎస్ యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య ఆరోపించారు. సుప్రీం కోర్టులో ఈ కేసు విచారణలో ఉండగా ఒక మహిళ హక్కులను కాలరాసి రాత్రిపూట అరెస్టు చేయడం కేంద్రంలోని బీజేపీ చేసే రాజకీయాలకు పరాకాష్ట అని తెలిపారు. కవిత అరెస్టు కు నిరసనగా యాదగిరిగుట్ట లో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమం లో బిఆర్ ఎస్ నాయకులు గడ్డమిది రవిందర్ మేడబోయిన కాటంరాజు,ఆరే యాదగిరి, బండ బాలసిద్దులు, ముఖ్యర్ల సతిష్ యాదవ్,కోల్ వెంకటేష్, సయ్యద్ బాబ,పల్లేపాటి బాలయ్య,ఆరే శివ గ్యాదపాక క్రాంతి, తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఢిల్లీ నుండి ఈడీ అధికారులు హైదరాబాద్ వచ్చి ఎమ్మెల్సీ , నిజామాబాద్ మాజీ ఎంపీ , కలవకుంట్ల కవితను అరెస్టు చేయడాన్ని ఆలేరు మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు భిక్షమయ్యగౌడ్ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ 19వ తేదీన కేస్ విచారణకి రావాల్సి ఉండగా ఈడీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే ఈ అరెస్టు జరిగిందని పేర్కొన్నారు. బీజేపీ కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు గతంలో అనేకసార్లు కవితను అరెస్టు చేయిస్తామని అన్నట్టుగానే ఆరెస్టు చేయించారన్నారు. ప్రజలే రానున్న ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రాజపేట

మండంలోని రఘునాథపురం గ్రామానికి డీఎంఎఫ్‌సీ నిధులు రూ.15 లక్షలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గాడి పెళ్లి శ్రావణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బల్ల యాదేశ్, యూత్ కాంగ్రెస్ నాయకులు డొంకెన భాస్కర్, బల్ల మురళి, సంపత్ ప్రశాంత్, మధు, లాలయ్య, చిన్న పోశయ్య, గోలి కిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండలంలోని చింతల గూడెం మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం రాచకొండ పోలీస్ కమిష నరేట్ ఆధ్వర్యంలో పోలీస్ జాగృతి కళాబృందం ఇన్‌చార్జ్ బండ కృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ జరిగితే 1930,100,షీ టీం,మైనర్లు ఎటువంటి వాహనాలు నడపకూడదు అనే వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వేముల కొండ గ్రామానికి చెందిన ఇంజమూరి భిక్షం ఇటీవల అనారోగ్యానికిగురయ్యాడు. తుమ్మల నర్సయ్య సేవా సమితి శనివారం రూ.3వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామ జెడ్పీహెచ్ఎస్‌లో శనివారం పదవ తరగతి విద్యార్థులకు మెటీరియల్ హాల్ టికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె రామచంద్రయ్య, ఎస్ఎంసి చైర్మన్ రాజబోయిన కొండల్ యాదవ్ , సీనియర్ టీచర్ సత్యవతి పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రం – 2 పక్క భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో శనివారం ఎస్సీ హాస్టల్ ఎదురుగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నమిలే మహేందర్, గౌడ్ టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, పార్టీ జిల్లా ,మండల నాయకులు అంకతి బాలయ్య ఆడెపు శ్రీశైలం, నెమలి కేదారి, గొల్లెన స్వామి, మేడిశెట్టి సురేష్, రాంగళ్ళ శ్రీను, అంకతి రమేష్, నరిశెట్టి కనకయ్య, ఆకిరెడ్డి రమేష్, గొల్లెన బిక్షపతి, ఏ. ఈ. పూర్ణచంద్రరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజపేట రమణ, అంగన్వాడి టీచర్ పార్వతి, పెద్దోళ్ల ప్రభాకర్, తాళ్లపల్లి ప్రవీణ్, పుల్లంగారి పోశయ్య పాల్గొన్నారు.

## పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో మండలంలోని ఆరెగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని లయన్స్‌క్లబ్ సేవ అధ్యక్షులు కటకం ప్రశాంత్ చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ నల్లగొండ జిల్లా మెంబర్ గోశిక కరుణాకర్ లైన్స్ క్లబ్ సీనియర్ మెంబర్ ట్రస్ట్ మెంబర్ లయన్ దాచేపల్లి శ్రీను హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-భువనగిరి

వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 11 కెవి మీనా నగర్ ఫీడర్ మెయింటనెన్స్‌లో భాగంగా మార్చి 17న ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు భువనగిరిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ పి సాయి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ అసౌకర్యానికి ప్రజలు మన్నించాలని కోరారు.

## వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

రాష్ట్రంలో వడ్డెర వృత్తిదారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బోదాసు వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని జై కేసారం గ్రామంలో వడ్డెర సంఘం ముఖ్య నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ 2023 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి కార్పొరేషన్ ఏర్పాటు చేయడంలో విఫలమైందన్నారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు ముద్దంగుల రవి,ఆలకుంట్ల రాములు,బోదాసు నరసింహ,గండికోట రామరాజు,కుంచపు శీను,శివరాత్రి పవన్,బోదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాక్ పార్లమెంట్ పై యువతకు అవగాహన

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక జాగృతి డిగ్రీ కళాశాలలో నల్లగొండ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పార్లమెంట్ ప్రోగ్రాం లో భాగంగా మాక్ పార్లమెంట్, నారి శక్తి, చిరు ధాన్యాలు, మై భారత్ అనే అంశాలపై యువతకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి, పర్యావరణ వేత్త సురేషగుప్త విశిష్ట అతిధులుగా హాజరై మాట్లాడారు. యువత మోక్ పార్లమెంట్ లాంటి ప్రోగ్రాం లో ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్ర జిల్లా మిషన్ కోఆర్డినేటర్ హర్ష, నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, నవభారత్ యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్, ఎన్వైకే వాలంటీర్ అంబేద్కర్. , కొండా నాయక్ పాల్గొన్నారు.

## ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనెమిలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం యువ నాయకులు మార్కశివ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ యువకులు అనిల్ ,మనీ, జ్ఞానేందర్ ,రమేష్, రాజు, భాస్కర్,శ్రవణ్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యాయలు శ్రీనివాస్ రెడ్డి,బుగ్గారెడ్డి, భారతి, ప్రసన్న కుమారి ప్రసూన కుమారి, మల్లేశం, అసీనుద్దీన్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని కుంట్లగూడెం గ్రామంలో తాగునీటి అవసరాల కోసం స్పెషల్ డెవలప్మెంట్ ఫైనాన్స్ ద్వారా 2 లక్షలా 50 వేలతో బోరు మోటార్‌ను శనివారం ఉదయంఎంపీటీసీ తడక పారిజాతమోహన్ నేత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి కిరణ్, గ్రామ పెద్దలు వెలగ నర్సిరెడ్డి,వెలగ శ్రీధర్ రెడ్డి,గుండు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన ఎరుకల సంఘం నాయకులు

నవతెలంగాణ-భువనగిరి

పోచంపల్లి మండలం పిల్లాయిపల్లిలో మే 22,23, తేదీలలో నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు ప్రభుత్వం నుండి వచ్చే రూ. 5 లక్షల నిధులను విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ ఎరుకుల సంఘం ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ హనుమంతు కె జెండగేను కలిసి కోరారు. కలెక్టర్ స్పందించి త్వరలో నాంచారమ్మ గుడిని సందర్శించి అక్కడి సమస్యలపై సన్నాహక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కూతాడి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి యాదగిరి, పిల్లాయిపల్లి గ్రామ శాఖ తెలంగాణ ఎరుకల సంఘం అధ్యక్షులు కుతాటి యాదగిరి, పిల్లాయిపల్లి గ్రామ కార్యదర్శి కుతాటి వెంకటేష్, పాల్గొన్నారు.

## ఎస్సీ ఉపకులాల ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎస్సీ ఉపకులాల ఏర్పాటుపై ప్రభుత్వం స్పష్టత ఇస్తూ నిర్ణయం తీసుకోవాలని ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బందల విష్ణు అన్నారు. శనివారం పట్టణంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 57 ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చేవేళ్ల డిక్లరేషన్‌లో భాగంగా హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 57 ఉపకులాల నాయకులు బెదరకోట దుర్గేష్, చంద్రగిరి లింగం, అశోకు, రమేష్, వాసు,పిల్లుట్ల కుమార్, వెంకటేశు సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పైసలు ఇస్తే తప్ప ఫైల్ కదలదు

- అవినీతి మయమైన తహసీల్దార్ కార్యాలయం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



తహసీల్దార్ కార్యాలయంలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి మొదలుకొని తహసీల్దార్ వరకు పైసలిస్తే తప్ప పని చయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.మండలంలోని వాయిళ్ల పెళ్లి గ్రామానికి చెందిన బంటు సైదులు తను నెల్లికంటి బాబు వద్ద సర్వేనెం .436/2 లో కొనుగోలు చేసిన భూమిని పట్టా చేయించుకునేందుకు సర్వే రిపోర్ట్ ఇవ్వమని కోరితే డిప్యూటీ తాసిల్దార్ ను కలవమని కొంతకాలం, ఎంఆర్ఐ నీ కలవమని మరి కొంతకాలం, సర్వే చేయించుకోమని ఇంకొంతకాలం కార్యాలయం చుట్టూ తిప్పుతూ తనను ఇబ్బందులకు గురిచేసినట్లు ఆరోపించారు. రూ.30వేలు ఇస్తే పని పూర్తి చేస్తానని ఓ మధ్య వర్తి ద్వారా తహసీల్దార్ తనకు సమాచారం పంపినట్లు బంటు సైదులు ఆరోపించారు. తను 2007లో నెల్లికంటే బాబు వద్ద కొనుగోలు చేసిన 250 చదరపు గజాల భూమిని ఇటీవల పట్టా చేసుకునేందుకు చౌటుప్పల్ లోని సబ్ రిజిస్టార్ కార్యాలయానికి వెళ్లగా సబ్ రిజిస్టర్ ఈ భూమి యొక్క వాస్తవ స్వభావానికి సంబంధించిన సర్టిఫికెట్ ను తహసీల్దార్ కార్యాలయం నుండి తీసుకురావాలని తెలిపినట్లు చెప్పారు.రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ కై రూ.25వేలు ఇప్పటికే ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.భూమికి వాస్తవ రిపోర్టు ఇవ్వమని తాసిల్దార్ ను కోరితే రూ .30 వేలు లంచం అడిగినట్లు ఆయన ఆరోపించారు.డబ్బులు ఎందుకు ఇవ్వాలని నిలదీసినందుకు రికార్డులు దొరకడం లేదని చెప్తున్నట్లు సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పనుల కోసం వెళ్లే రైతుల పట్ల కార్యాలయం సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి ఫైళ్ళకు మ్యానువల్ పహాని రికార్డులకు ఏ పని కోసం వెళ్లిన పైసలు ఇవ్వండి పనులు చేయడం లేదని ఆయన ఆరోపించారు.

**తహసీల్దార్ వివరణ:** నేను ఎవరిని డబ్బులు అడగలేదు. వాయుల్లపల గ్రామానికి చెందిన బంటు సైదులుకు సంబంధించిన భూమి ప్రభుత్వం, ప్రైవేటు దా అనేది రికార్డుల్లో చూడాల్సి ఉంది.నాకు సమయం లేక బయటికి వెళ్లాను ఎవరిని నేను డబ్బులు అడగలేదు. రూ. 30వేలు అడిగాననేది అవాస్తవం.

# తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

నవతెలంగాణ-అడ్డగూడూరు



తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధే ప్రధాన లక్ష్యం అని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండలంలోని గురుజాల నుండి మా నాయకుంట, అడ్డగూడూర్ , చౌల్లరామారం, చిన్నపడిషాల వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు సిఆర్ఐఎఫ్ నిధుల అంచనా విలువ రూ: 25.00 కోట్లు తో డబుల్ రోడ్డు పనులను ఎమ్మెల్యే మందుల సామెల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి. ఈ. , చౌల్లారామారం గ్రామ సర్పంచ్ నిమ్మనగోటి. జోజి , అడ్డగూ డూరు ఎంపిటిసి పెండ్యాల భారతమ్మ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాశం సత్యనారాయణ, కొప్పుల నిరంజన్ రెడ్డి , గూడెపు పాండు, పూల పెళ్లి సోమిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్యామ్ గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బీబీనగర్



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యామ్‌గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం మండలంలోని రాఘవపురంలో తన వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా పార్టీ నాయకులు నిర్వహించారు. సందర్భంగా శ్యామ్ గౌడ్‌కి భారీ గజమాలతో సన్మానించి కేకు కట్ చేసి సత్కరించినారు. అనంతరం నాయకులు, క కర్యకర్తలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, టంటం భార్గవ్, పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్, వాసుదేవరెడ్డి, రాజేందర్ నాయక్, రాముల నాయక్, సతీష్ నాయక్ బెండ ప్రవీణ్ టంటం రఘు, సామల వేణు, తో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రాఘవపురంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

నవతెలంగాణ-బీబీనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు కార్యక్రమాన్ని రాఘవపురం, లక్ష్మీదేవి గూడెం, గ్రామాల్లో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్నారు. శనివారం విద్యార్థులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు అడిగిన సందేహాలకు సమయ స్ఫూర్తితో విద్యార్థులు సమాధానాలు చెబుతు ప్రజలను మోటివేట్ చేశారు. అంతే కాకుండా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలో విద్యార్థులకు క్లాసులు నిర్వహించి కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ,ప్రోగ్రాం ఆఫీసర్స్ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్ పాండురంగ శర్మ ,కోఆర్డినేటర్స్ డాక్టర్ విజయలక్ష్మి, స్రవంతి, ప్రతిభ, సంతోష ,విద్యార్థులు, లు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి



చౌటుప్పల్:క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని డాక్టర్ ముస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రీమియం లీగ్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, నాయకులు ఉబ్బు వెంకటయ్య, కేతరాజు అచ్చయ్య, బొబ్బిళ్ళ మురళి, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, సంద గళ్ళ సతీష్ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, రావుల స్వామి, పందుల రాజేష్ గౌడ్, చింతల సాయిలు, తూర్పునూరి నరసింహ గౌడ్, రవి గౌడ్, చామకూర యాదయ్య, ఇప్ప వెంకటేష్, సురిగి శ్రీను, బత్తుల లింగస్వామి, ఆలే చిరంజీవి, కేతరాజు మహేష్ పాల్గొన్నారు.

## అభాగ్యులకు ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

నవతెలంగాణ-నకిరేకల్



అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 44 మందికి రూ .17 లక్షల 32 వేల సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నాయకులు నకరేకంటి ఏసు పాదం, గాజుల సుకన్య పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, ఆయ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు,పార్టీ మాజీ శాసనసభాపక్ష నాయకుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఆయన హుజూర్‌నగర్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని,ఈఎన్నికలు ప్రజల భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలన్నారు.మరోసారి మోడీ అధికారంలోకి వస్తే దేశం,దేశంలాగా ఉండదన్నారు.ప్రజలు మరిన్ని కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద మొత్తం బడా కాంట్రాక్టర్లకు, పారిశ్రామికవేత్తలకు దోచి పెట్టేందుకే పనికి వస్తాడన్నారు.రాజ్యాంగాన్ని మార్చేసారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్న, రాజ్యాంగాన్ని నిలబెట్టుకోవాలన్నా, బీజేపీని తరిమికొట్టక తప్పదని హెచ్చరించారు.ఇప్పటికే రాష్ట్రాల హక్కులను హరింపజేస్తూ రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్నారని దుయ్యబట్టారు. బీజేపీయేతర రాష్ట్రాలలో గవర్నర్ల ద్వారా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల పాలనకు అడ్డుపడుతున్నారని,ఒకే భాష ఒకే దేశం ఒకే మతం ఉండాలన్నట్టుగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలు,ప్రజాతంత్ర వాదులు దేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మతతత్వ బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,వట్టెపు సైదులు,దుగ్గి బ్రహ్మం,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నంవీరమల్లు తదితరులు ఉన్నారు.

# నందికొండ చైర్మెన్ ఎన్నికకు ముహూర్తం ఖరారు

- చైర్మెన్ ఎన్నికకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్నికల అధికారులు
- 22న చైర్మన్,వైస్ చైర్మన్ ఉత్కంఠకు తెర
- కాంగ్రెస్ ఎన్నిక లాంఛనమే
- ఆశావాహులు ఎందరున్న ఇద్దరి మధ్యనే తీవ్రపోటీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పదవులకు ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగమమైంది.మార్చి 22న సమావేశం నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నికకు గ్రీన్‌సిగ్నల్ లభించినట్లయింది.నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండటం మున్సిపాలిటీని కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే చేరికలను ప్రోత్సహించడంతో నందికొండలో కాంగ్రెస్ సభ్యుల మెజార్టీ పెరిగింది.

**అవిశ్వాస పరీక్షలో నెగ్గడంతో...**

నందికొండ మున్సిపాలిటీలో కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస పరీక్షలో నెగ్గడంతో ఎన్నికలు అనివార్యమయ్యాయి. నందికొండలో ఫిబ్రవరి 15న అవిశ్వాసం ప్రవేశపెట్టి తీర్మానం నెగ్గిన కారణంగా నందికొండ మున్సిపల్ చైర్పర్సన్ అనూష రెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్ లు పదవీచ్యుతులు కాగా వారి స్థానంలో కొత్తవారిని ఎన్నుకోవలసి ఉంది. నందికొండ మున్సిపాలిటీలో అవిశ్వాసం నెగ్గడంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికలు నిర్వహించాల్సిందిగా ఎలక్షన్ కమిషన్‌కు సమాచారం అందించారు. దీంతో మార్చి 22న చైర్మన్, వైస్ చైర్మన్ల పదవులకు ఎన్నికలు నిర్వహించేలా నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.




**హస్తగతం లాంఛనమే....**

నందికొండ మున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్‌ను దాటి కాంగ్రెస్ సభ్యుల మెజార్టీ ఉండటంతో హస్తగతం కావడం లాంఛనమే కానుంది.అవిశ్వాసం నెగ్గిన అనంతరం బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ సభ్యులు ఉండగా మారిన రాజకీయ సమీకరణాలలో భాగంగా ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో కాంగ్రెసుకు మెజార్టీ పెరిగింది.దీనితో కాంగ్రెస్ కు 6గురు సభ్యులు ఉండగా బిఆర్ఎస్ కు 5గురు సభ్యులు ఉన్నారు. 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ,8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ మధ్య తీవ్రపోటీ నెలకొంది.కాంగ్రెస్ పెద్దలు సహకరిస్తే నందికొండ మున్సిపల్ చైర్మెన్,గా 8వ వార్డు కౌన్సిలర్ అన్నపూర్ణ, వైస్ చైర్మెన్‌గా 3వ వార్డు కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్ ఎన్నికయ్యే అవకాశం ఉంది.చివరి నిమిషంలో మార్పులు చోటు చేసుకుంటే అటు ఇటయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చర్చించుకోవడం విశేషం.

## విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయండి

- జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



పదవ తరగతి విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశ అని, పదవ తరగతిలో విద్యార్థి సాధించిన మార్కులు ఉన్నత విద్యతోపాటు ఉద్యోగ అవకాశాల్లో కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయని విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. ఈనెల 18 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న దృశ్య, విద్యార్థులందరూ విజయ వంతంగా పరీక్షలు పూర్తి చేయాలనే ఉద్దేశంతో తెలంగాణ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో శనివారం నల్లగొండ లోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయం నందు ఘనంగా ఆశీర్వాద పూజను నిర్వహించారు.. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి.వి. రావు, ట్రస్మా రాష్ట్ర నాయకులు గంట్ల అనంతరెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, ట్రస్మా జిల్లా కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, ఎం.డి. అజీజ్, గొట్టిపర్తి చంద్రశేఖర్, పాముల అశోక్, హాలియా శ్రీనివాస్, అరోరా వెంకట్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, మహేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంటు ఎన్నికలు సజావుగా జరిగేలా అందరూ సహకరించాలని ఆర్డీఓ జి.శ్రీనివాసరావు,డీఎస్పీ రాజశేఖర్ కోరారు.శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం పోలీసులు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం జరిపి ఎన్నికలపై పలు సూచనలు,సలహాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి ఉన్నందున 24 గంటల్లోపు వివిధ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, గోడలపై రాతలను తొలగించాలన్నారు.ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు పోలింగ్ కేంద్రాల వద్ద మౌలికసదుపాయాల కల్పన కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు డివిజన్‌లో ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని విధుల పట్ల నిర్లక్ష్యం చేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్‌లోని తహసీల్దార్లు, ఎంపీడీఓలు, కమిషనర్లు, పోలీసు అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-కేతపల్లి



మండలం లోని కొండకింది గూడెం గ్రామానికి చెందిన మేరెడ్డి ప్రవీణ్ రెడ్డిని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశంలకు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ తప్పక అప్‌డేట్ చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ లత

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో గ్యాస్ ఉన్న ప్రతిఒక్కరూ ఈకేవైసీ అప్ డేట్ తప్పక చేయించుకోవాలని అదనపు కలెక్టర్ బీఎస్. లత సూచించారు.శనివారం కలెక్టరేట్‌లోని గ్యాస్ డీలర్స్, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.వ్యాపారస్తులు కమర్షియల్ సిలెండర్ మాత్రమే వాడాలని సూచించారు.గ్యాస్ అందించుటలో వినియోగదారులకు మెరుగైన సేవాలందించాలని, గ్యాస్ బాయ్స్‌తో ఇబ్బందులు ఎక్కడకుండా రాకుండా డీలర్లు, సంబంధిత అధికారులు చూడాలన్నారు.ఒక సంవత్సరానికి వినియోగదారులు 12 వరకు వినియోగించుకోవచ్చని అలాగే హోటళ్ళు,వ్యాపారస్తులు రెసిడెన్సిల్ సిలెండర్ వాడితే చర్యలు తీసుకుంటామని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ మోహన్‌బాబు, అసోషియేషన్ అధ్యక్షురాలు కొటేశ్వరి, వివిధ కంపెనీల గ్యాస్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొడారి వెంకటేష్‌కు తెలంగాణ రాష్ట్రస్థాయి కమ్యూనిటీ సేవా అవార్డు

- పిల్లల హక్కులు, మహిళా సాధికారత కృషికి గుర్తింపు

నవతెలంగాణ - భువనగిరి



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రకటించిన రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డు లలో కమ్యూనిటీ సర్వీస్ అవార్డు-2024కు భువనగిరి కి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లోని చందానగర్ లోని హోటల్ స్వాగత్ రెసిడెన్సీ లో జరిగిన ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి హాజరైన పద్మశ్రీ శాంతా సిన్హా చేతులమీదుగావెంకటేష్ అవార్డును అందుకున్నారు. జిల్లాలో గత దశాబ్ద కాలంగా, పిల్లల హక్కుల పరిరక్షణ కోసం , మహిళా సాధికారత కోసం కృషి చేసిన కొడారి వెంకటేష్ రాష్ట్రస్థాయి ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కొడారి వెంకటేష్ మాట్లాడుతూ పిల్లల హక్కుల కోసం, మహిళా సమానత్వం కోసం నిరంతరం కృషి చేస్తున్న మా మార్గదర్శి పద్మశ్రీ శాంతా సిన్హా చేతులమీదుగా అవార్డును అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. ఎక్సలెన్స్ అవార్డు ఎంపికకు సహకరించిన వికారాబాద్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మెన్. వెంకటేష్, సభ్యులు ధనసిరి ప్రకాష్ లకు కొడారి వెంకటేష్ ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు రాస్తారోకో



నవతెలంగాణ-వేములపల్లి

ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునే దారి లేక రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. పాలకులు మారిన రైతుల దుస్థితిని పట్టించుకునే వారు కరువయ్యారు.ఎన్నో కష్టనష్టాలకు వోర్చి పండించిన పంటను మిల్లులకు తరలించగా కొనేవారే కరువయ్యారు.మండల పరిధిలో సుమారు 14 మిల్లులు ఉండగా రెండు మూడు మిల్లులు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.అధికారులు కానీ పాలకులు కాని లేకపోవడంతో చేసేదిలేక రైతులు తమ ధాన్యాన్ని కొనాలంటూ శనివారం శెట్టిపాలెం సమీపంలో అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మండలంలో సుమారు 22 వేల ఎకరాలు ఉండగ రబీలో 13 వేలఎకరాల్లో వరి పంట సాగు చేశారు. భూగర్భ జలాలు అడుగంటడంతో సాగు చేసిన పంటలో సగం మాత్రమే చేతికొచ్చింది.సుమారు 6000 ఎకరాల్లో మాత్రమే పంట చేతికి వచ్చింది.కన్నీరు మున్నీరవుతూ తీసుకొచ్చిన ధాన్యాన్ని అమ్ముకుందామంటే మిల్లులకు గేట్లు వేసి ఉండడంతో ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది.అధికారులకు, పాలకులకు ఫోన్ చేసిన పట్టించుకోకపోవడంతో రైతులు రోడ్డెక్కారు.సుమారు అర్ధ గంట సేపు రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు అక్కడికి చేరుకొని ధాన్యం కొనుగోలు చేపిస్తామని హామీ ఇవ్వడంతో విరమించారు.అనంతరం మిల్లులోకి ధాన్యం ట్రాక్టర్లను తరలించారు.ఇంత ధాన్యం కొనుగోలు చేయలేమంటూ మిల్లర్లు మొరాయించారు.నిన్న మొన్నటి వరకు రూ.2600 పైగా ధర పలికిన ధాన్యానికి రూ.2400 ధర నిర్ణయించారు.మిగతా మిల్లులు కొనుగోలు చేయకపోవడం వల్ల చేసేది లేక ధాన్యాన్ని తక్కువ రేట్‌కు అప్పగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు రాకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మిల్లు వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేసేలా, మద్దతు ధర అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పులిహోర, మజ్జిగ పంపిణీ హర్షణీయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలకు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్య క్షులు ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో పులిహోర,మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ అన్నారు.జాతీయ లోక్‌అదాలత్ సందర్భంగా శనివారం స్థానిక కోర్టు ఆవరణలో ఇమ్మడి సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పులిహోర, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇమ్మడి సోమనర్సయ్యకు అభినందనలు తెలిపారు. జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశీ పులిహోర, మజ్జిగ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తులు ప్రశాంతి, శ్రీవాణి, సూర్యాపేట బార్ అసోషియేషన్ అధ్యక్షులు గోండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలబోయిన నర్సయ్య, ట్రెజరర్ రాచకొండ యాదగిరి పాల్గొన్నారు.



## నిధులు కుదించి ఉపాధిని ఉరితీస్తున్న మోడీ ప్రభుత్వం

నవతెలంగాణ-వేములపల్లి



కేంద్ర ప్రభుత్వం నిధులు కుదించి ఉపాధి హామీ చట్టాన్ని ఉరితీస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలుపనిచేస్తున్న ప్రదేశాన్ని సందర్శించి వారితో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కుదించడం వల్ల చేసిన పనులకు వేతనాలు రావడం లేదన్నారు.గతేడాది పనిచేసిన కూలీలకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున పెండింగ్‌లో వేతనాలు ఉన్నాయన్నారు.వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈచట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్ర పూనుకుందని, అందులో భాగంగానే నిధులు ప్ర సంవత్సరం తగ్గిస్తూ రావడం జరుగుతుందన్నారు. వెంటనే రెండు లక్షల కోట్ల రూపాయల్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పనిచేసే చోట కనీస సౌకర్యాలు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.మస్టర్ లేకుండా చేయడం వల్ల కూలి ఎంత పడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 272 రూపాయల కూలి ఎక్కడ రోజుకు రావడంలేదని, కొలతలతో పనిచేస్తున్న కూలీలకు 100 నుండి 120 రూపాయలకు మించి ఎక్కడా కూలి పడడం లేదన్నారు.ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలు ఎత్తివేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు 600 రూపాయల వేతనం పడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేనిచో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు, మండల కార్యదర్శి రెమిడాల భిక్షం,గ్రామ అధ్యక్షులు పుట్టల ప్రేమకుమార్,కార్యదర్శి దైదస్వప్న,నాయకులు పుట్టా సుహాసిని, పాల్వాయి సాగర్, మాతంగి మిల్కీ, మాతంగి శ్రీలత ,ఒంటెపాక మంగమ్మ,వడ్డేయాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలి

నవతెలంగాణ - భువనగిరి



మండలం పరిధిలో పెంచికల్ పాడు చౌరస్తా వద్ద ఐటీఐ కాలేజీ ఎదురుగా జాతీయ రహదారిపై అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ జాతీయ రహదారిపై పెంచికల్ పాడు మీదుగా భువనగిరి మండలం,వలిగొండ మండలం, ఆత్మకూరు మండలంలోని అనేక గ్రామాలకు ప్రజలు రవాణా చేస్తుంటారన్నారు. ఇప్పటికే 45 మంది చనిపోయారన్నారు. అనేక సార్లు ఎంపి, ఎమ్మెల్యే లకు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి అండర్ పాస్ బ్రిడ్జిని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు పెంచికలపాడు సర్పంచ్ సిల్వేరు ఎల్లయ్య,మాజీ మండల కమిటీ సభ్యులు ,వడ్డబోయిన వెంకటేష్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య రాజు, గ్రామస్తులు కృష్ణ ,పాశం శ్రవణ్ కుమార్, అందాలు మల్లేష్ ,నవీన్,మహేష్,అశోక్,లావణ్య పాల్గొన్నారు.

# పరీక్షలు అంటే భయం ఎందుకు? ఒత్తిడిని జయించడం ఇలా...

నవతెలంగాణ-తుంగతుర్తి

మన రాష్ట్రంలో దాదాపు 12 లక్షలా15 వేల మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నారు.సూర్యాపేట జిల్లా నుండి 12,333 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు.పరీక్షలు దగ్గర పడుతున్న కొద్ది కొంతమంది విద్యార్థులలో తెలియని ఒక ఆందోళన మొదలవుతుంది.సంవత్సరమంతా ఎంత బాగా చదివినా,మొదటి నుండి సరిగ్గా ప్రిపేర్ అయినప్పటికీ కూడా పరీక్షలు ఒత్తిడిని కలిగిస్తాయి.కొన్నిసార్లు తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల వైపునుంచి విద్యార్థులపై ఉండే అంచనాలు వారి ఒత్తిడి స్థాయిలను మరింత పెంచుతుంది.ఈ ఒత్తిడిలో నేర్చుకున్నదంతా మర్చిపోతారు.ఇది నిరాశ నిస్పృహలకు గురిచేస్తుంది. పరీక్షల వేళ ఇలాంటి ఒత్తిడి,ఆందోళన ఉండడం, సర్వసాధారణం.అయితే పరీక్షల ఒత్తిడి నుండి బయటపడే మార్గాలు ఉన్నాయి.పరీక్ష సమయానికి అర్ధగంట ముందే పరీక్ష కేంద్రం చేరుకునేలా చూడాలి.మీకు ఇచ్చిన బుక్‌లెట్ యందు, పేరు హాల్ టికెట్ నెంబర్ సరిగా ఉన్నాయా లేదో చెక్ చేసుకోవాలి.ఎవరితో మాట్లాడకుండా శ్వాసపైన దృష్టి నిలపండి ఇంకా బాగా భయమేసినట్టయితే మధ్య మధ్యలో ఆపుకుంటూ గ్లాస్ ఒక నీరు తాగాలి.క్వశ్చన్ పేపర్ ఇచ్చాక ఒకటికి,రెండుసార్లు చదవాలి.వాటిలో ఏది ఈజీగా ఉంటుందో,ఏది స్పష్టంగా రాయగలరో ముందుగా నిర్ణయించుకొని,ఇచ్చిన మార్కులకు అనుగుణంగా పాయింట్లు రూపంలో రాస్తూ, చిత్రపటంలోని భాగాలకు ఎదురుగా పేర్లు రాయాలి. ఒక్క ప్రశ్నను



కూడా వదలకుండా రాయాలి ఈజీగా ఉన్నవి మొదటగా, కొంచెం తెలియని ప్రశ్నలు చివరగా రాయండి.

**ఇతరులతో పోల్చుకోవద్దు**

పరీక్ష ఎవరూ బాగా రాశారన్నది ఇక్కడ ముఖ్యం.మీ శక్తి సామర్థ్యాలు ఏమిటో మీకు ముందే తెలుసు, ఎవరి పఠనాశక్తి వారిది,కాబట్టి చదువుపై దృష్టి కేంద్రీకరించండి.

**చదువుకునే నైపుణ్యం పెంపొందించుకోండి**

పరీక్ష సమయం దగ్గరయ్యే కొద్ది,మనం నేర్చుకునే విధానం మెరుగుపరచుకోండి.రివిజన్,గమనికలు,రేఖాచిత్రాలు,కొండ గుర్తులు బండ గుర్తులు,విజువల్స్ సాధన ద్వారా మెరుగుపరచుకోండి.

**చదువుకునే సమయంలో విరామం తీసుకోండి**

ఏకధాటిగా చదవకుండా మధ్య మధ్యలో విరామం తీసుకోండి ఈ విరామం తీసుకోవడం వలన మన మైండ్ రిఫ్రెష్ అవుతుంది.ప్రతి గంటకు రెండు నుంచి ఐదు నిమిషాల సమయంతో బ్రేక్ తీసుకొని చదవండి. మీరు చదువుకోవడానికి ఎంచుకున్న ప్లేస్ కూడా చాలా ముఖ్యం.కఠినమైన సబ్జెక్టు ముందుగా చదవండి, సులభమైన సబ్జెక్టు చివరగా చదవండి.

**పౌష్టికాహారం తీసుకోవాలి**

చదివింది అర్థం చేసుకుని గుర్తు ఉండాలి అంటే సరైన పోషక ఆహారం తీసుకోవాలి.ఇలా తీసుకోవడం మూలంగా శారీరకంగా,మానసికంగా దృఢంగా ఉండవచ్చు.జంక్ ఫుడ్,పిజ్జా,బర్గర్,బిర్యాని ఆయిల్ ఫుడ్లు అసలు తీసుకోకూడదు.విటమిన్ 'సి' కలిగివున్న సిట్రస్ జాతి ఫలాలను ఎక్కువగా తీసుకోవాలి.ఇవి తీసుకోవడం వలన రక్తపోటును తగ్గించి,ఒత్తిడిని కలిగించే హార్మోన్‌ను నియంత్రిస్తుంది.

**వ్యాయామం తప్పనిసరి**

శారీరక శ్రమ అవసరం,నడక,పరుగు,స్విమ్మింగ్, స్కిప్పింగ్ వీటితోపాటు యోగా,బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేసినట్టయితే,ఒత్తిడిని జయించే హార్మోన్ మనం మెదడు యందు ఉత్పత్తి అవుతుంది.

**నిద్ర**

పగలు రాత్రి అని తేడా లేకుండా చదవడం మంచిది కాదు.ఒకేసారి అతిగా చదవడం వల్ల శరీరంతో పాటు, మెదడు అలసిపోయి,నిద్రలేకపోవడం వల్ల చదివింది గుర్తుకురాదు,గుర్తుకు వచ్చిన ఏకాగ్రతతో రాయలేరు, అందుకనే దాదాపు 8 గంటలు సంపూర్ణ నిద్ర అవసరం.

**ప్రణాళిక**

ఏ సబ్జెక్టు ఎప్పుడు చదవాలో, ఇటువంటి సమయాలు చదవాలో, కష్టతరమైన సులభతరమైనవి అని సపరేషన్ చేస్తూ సాధన చేసుకునే విధంగా ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి.

**సానుకూల స్పందన**

మీ పిల్లలకు వచ్చే మార్కులు ఎలా ఉన్నా సానుకూలంగా స్పందించండి.తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రశాంతంగా ఉండండి,వచ్చిన ఫలితాలను సరైన రీతులో తీసుకోవడం చాలా ముఖ్యం,కఠిన చర్యలు తీసుకోకుండా, అనారోగ్యకరమైన ఒత్తిడి గురికాకుండా చేస్తుంది.

**ప్రతికూల ఫలితాల వల్ల ఎన్నో లాభాలు**

కొన్ని సందర్భాలలో ఊహించని ఫలితాలు మిమ్ములను మీకు పరిచయం చేస్తాయి,మీరు నేర్చుకునే అంశం మరి లోతైన అధ్యయనం చేసే అవకాశమిస్తాయి. మీ అధ్యయన శైలి మార్చుకోవడం కోసం ఇదే తొలిమెట్టు అందువల్ల బలహీనంగా ఉన్న వాటిపైన ఎక్కువ దృష్టి పెట్టవచ్చు ప్రపంచంలో అత్యంత విజయవంతమైన వ్యక్తులు కూడా తమ జీవితంలో ఏదో ఒక విషయంలో విఫలమయ్యారు.మీకు ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఎక్కువగా ఉండి ఉండవచ్చుచింతించాల్సిన అవసరంలేదు.ప్రతి వ్యక్తికి మనోధైర్యం ముఖ్యం.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | మార్చి 17, 2024 | www.navatelangana.com

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన బోయ నరసింహ కు 60 వేల రూపాయలు గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం నకిరేకల్ లోని ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయంలో ఆయనకు అందజేశారు ఈ కార్యక్రమంలో చిట్యాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ ఉరుమడ్ల గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, కోనేటి యాదగిరి, గంగపురం వెంకన్న, లింగయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ- చిట్యాల టౌన్



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన పట్టణకేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సైదబాబు తెలిపిన వివరాల ప్రకారం... భువనగిరి నుంచి నల్లగొండ వస్తున్న టీఎస్ జీరో 5 యు డి 59 63 నెంబర్ గల బైకును నడుపుతున్న వ్యక్తి పట్టణంలోని భువనగిరి రోడ్డులోని లక్ష్మిగార్డెన్ వద్ద రోడ్డుదాటుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన రాములు(42)ను ఢీ కొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. రాములు తన కుమార్తెను ఆస్పత్రికి చూపించేందుకు చిట్యాలకు వచ్చాడు. రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగింది. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రతి కార్యకర్తనూ బిడ్డలా చూసుకుంటా :జానారెడ్డి



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రతి కార్యకర్తనూ తమ కుటుంబంలో ఓ బిడ్డగా చూసుకుంటానని సీఎల్పీమాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు.శనివారం కొండమల్లేపల్లి మండలంలోని 9 గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి జానారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా తన తనయుడు రఘువీర్‌రెడ్డి బరిలో ఉంటున్నారన్నారు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు అందరూ ఐక్యతతో ఉండి రఘువీర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారందరికీ పాత కొత్త తేడా లేకుండా ప్రతి కార్యకర్తను బిడ్డగా చూసుకుంటానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదన్నారు.దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు పాత,కొత్త అనే తేడా,బేధం లేకుండా రెండు భుజాలపైన మోస్తూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో జానారెడ్డి కుమారులు రఘువీర్‌రెడ్డి, జయవీర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవినాయక్, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, జెడ్పీటీసీ పసునూరి సరస్వతమ్మ, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వి.వేమన్‌రెడ్డి, పసునూరి యుగంధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, కొండమల్లేపల్లి మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచులు వెంకట్‌రెడ్డి, లలిత భీమ్‌సింగ్‌నాయక్, అనిత రాములు నాయక్,రాములునాయక్, ఆర్.అరుణ,సక్రు నాయక్, గడ్డం శ్రీరాములు, పంది రుద్రమ్మ శ్రీను, కైసర్‌ఖాన్ పాల్గొన్నారు.

## తిరుపతి నమూనాతో...
## శ్రీవెంకటేశ్వర ఆలయ ప్రతిష్ఠ

- ఆలయ నిర్మాణ కాలం 9ఏండ్లు
- నేడు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం
- గోవింద నామ స్మరణతో భక్తుల పరవశం
- సంతాన ప్రాప్తి కోసం హోమంలో పాల్గొన్న భక్తులు
- తిరుపతి వెళ్లిన భావన కలిగే విధంగా గుడి నిర్మాణం
- గోపురాల నిర్మాణం కంచి శిలలతో
- 50 అడుగుల ఏకశిలా ధ్వజ స్థంభం

నవతెలంగాణ - ఆలేరు





యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట దేవస్థానానికి 20 కిలోమీటర్ల దూరంలో రాజపేట మండలంలోని రేణిగుంట గ్రామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పచ్చని ప్రకృతి ఒడిలో ఆంధ్ర ప్రదేశ్‌లో గల తిరుపతి దేవస్థానం నమూనాలతో ఏమాత్రం తీసిపోకుండా తొమ్మిదేండ్లు అనేక మంది శ్రామికులు, శిల్పులు కష్టపడి శ్రీ వెంకటేశ్వర ఆలయం నిర్మించారు.ఈ నెల 12 తేదీ నుండి 18వ తేదీ వరకు జరుగుతున్న సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి లా ఆలయ ప్రారంభం ప్రాణ ప్రతిష్ఠ, కల్యాణ మహోత్సవంలో హైదరాబాద్‌తోపాటు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని రెయిన్‌బో ఆగ్రో ఫామ్ ఎండి దేవాలయ నిర్మాణ దాతలు సూది రెడ్డి కళావతి నాగిరెడ్డి తెలిపారు. శనివారం రేణిగుంట గ్రామంలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న రెయిన్‌బో అగ్రి ఫామ్ ఆవరణలో జరుగుతున్న కార్యక్రమంలో యాదిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని దర్శించుకుని 20 కిలోమీటర్ల దూరం గల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకునే విధంగా భక్తులకు అన్ని వసతులతో పాటు అన్నదానం కూడా ఏర్పాటు చేసామని తెలిపారు. వ్యయ ప్రయాసలకు ఓర్చి తిరుపతి వెళ్లలేని భక్తులకు రేణిగుంటలోని వెంకటేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటే తిరుపతిని దర్శించుకున్న సంతృప్తి కలిగే విధంగా నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. శనివారం జరిగిన హోమంలో సంతానం లేని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతానం కోసం వేడుకున్నారని వివరించారు. భక్తుల గోవింద నామస్మరణంతో తనకల నెరవేరిందన్నారు. ఆదివారం రోజున ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఎదురుగా కోనేరు ఆంజనేయ స్వామి గరుడలయం , 51 అడుగులు ఏకశిలా ధ్వజస్తంభం, కల్యాణ మండపం, భక్తుల కోరికలు తీర్చే కలియుగ దైవం శ్రీ సిద్ధివెంకటేశ్వర శ్రీదేవి భూదేవి ఆలయం మన అందరి ఆలయంగా భక్తులు భావించాల్సిందిగా కోరారు. యాదిగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని అక్కడి నుండి 20 కిలోమీటర్లు ప్రయాణిస్తే చాలు ఈ ఆలయం దర్శన భాగ్యం కలుగుతుందని ఇక్కడి నుండి మరో 15 కిలోమీటర్లు ప్రయాణిస్తే కొలనుపాక గ్రామంలోని ప్రఖ్యాత సోమేశ్వర ఆలయంతోపాటు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన జైన మందిర్ దర్శించుకుని భక్తులు తమ ఆధ్యాత్మికత టూర్ పరిపూర్ణమవుతుందన్నారు. ఈ నిర్మాణానికి కంచి శిలలు తీసుకువచ్చి శిల్పులచే గోపురాలు మూర్తులను తయారు చేయడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం స్వామి వారి కల్యాణం ఉంటుందని మూడేండ్ల నుండి ప్రతి శనివారం నిర్మాణ సమయంలోనే చూడడానికి వచ్చిన భక్తులకు అన్నదానం 500 మందికి చేయడం జరుగుతుందన్నారు. ఇకముందు కూడా ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు ఒక్కసారి దర్శించుకుని వెళితే మళ్లీ మళ్లీ వచ్చే విధంగా భక్తుల కు ఆధ్యాత్మిక భావన పెంపొందించే విధంగా గుడి నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. ఈ గుడి నిర్మాణంలో ఆగ్రో ఫార్మ్ ఎండిలు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, వట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మట వెంకట రాజేశ్వరి శ్రీనివాస్ రావుల అకుంఠ దీక్షతోపాటు ఆర్థిక భారాన్ని కూడా వేసుకొని నిర్మాణంలో పాలుపంచుకోవడం పట్ల ప్రత్యేకంగా ,శిల్పులకు శ్రామికులకు పాల్గొంటున్న భక్తులకు రెయిన్‌బో అగ్రి ఫామ్ సిఎండి నాగిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మాదిగలను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- మాదిగ జేఏసీ చైర్మెన్ పిడమర్తి రవి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం మాదిగలను ఏబీసీడీ వర్గీకరణ పేరుతో విస్మరిస్తుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని మాదిగ జేఏసీ చైర్మెన్ ,మాజీ ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మెన్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు.శనివారం జిల్లాకేంద్రంలోని పబ్లిక్‌క్లబ్‌లో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీద గోవిందరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పదేండ్లుగా ఎస్సీ వర్గీకరణ చేయకుండా అనేక కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను అన్ని రంగాల్లో ఎదగనీయకుండా చేసిందని విమర్శించారు. మాదిగలకు జనాభా దామాషా ప్రకారం విద్య, వైద్య, రంగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలనికోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ జర్నలిస్టుల జేఏసీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఎడ్వర్డ్, యూత్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బొజ్జ సంజయ్, మాదిగ జేఏసీ సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు జెఫన్యా, యూత్ అధ్యక్షులు బెజవాడ శ్రవణ్, కోదాడ అధ్యక్షుడు నూకపంగు ఈదయ్య, హుజూర్‌నగర్ అధ్యక్షుడు రాం సైదులు, న్యాయవాదుల జేఏసీ సంఘం అధ్యక్షుడు మామిడి మట్టయ్య, బచ్చలకూరి జానయ్య, గరిడేపల్లి ఎంపీటీసీ కడప ఇసాక్, కొండమీద వెంకన్నపాల్గొన్నారు.

## పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ, పాఠశాల ప్రత్యేక అధికారిని డి.విజయ, సైదులు, వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరం లోటు

నవతెలంగాణ-గరిడేపల్లి

రంగారెడ్డి మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని మంగాపురం గ్రామములోని రాత్రి గుండెపోటుతో మృతి చెందిన నలబోలు రంగారెడ్డి మరణం చాలా బాధాకరమన్నారు.ఆయన మంచి శ్రేయోభిలాషి,స్నేహితుడన్నారు.అనంతరం పూలమాలతో ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండు శంభయ్య, మాజీ ఎంపీటీసీ గంధ వినోద, మాజీ వార్డు సభ్యులు రాయరాల శ్రీను, మాజీ ఉపసర్పంచ్ మీసాల,మట్టయ్య,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివ్వాస్ రాయిని గూడెం మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి,మాజీ సర్పంచ్ రామారావు ,మాజీ సర్పంచ్ దేవదానం మాజీ ఎంపీటీసీ,బెక్కం కృష్ణయ్య, కత్తర్ భుజం ,మాజీ సర్పంచ్ వెంకన్న,మంగాపురం మాజీ సర్పంచ్ వెంకటయ్య,నాగమణి, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ చాంద్‌మియా పాల్గొన్నారు.

## అవినీతి బురదలో చిక్కుకున్న బీజేపీ

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్




ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారంలో బీజేపీ అవినీతి బురదలో చిక్కుకుందని సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో నిర్వహించిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఎన్నికలఫండ్ పేరుతో సాగించిన మనీల్యాండరింగ్‌తో సహ అక్రమాలన్ని ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయన్నారు.రూ.100 కోట్ల టర్నోవర్ కూడా లేని కంపెనీ రూ.200 కోట్లు ఫండు ఇచ్చినట్టు అసలు కంపెనీకి సొంత వెబ్‌సైట్ కూడా లేని వాళ్ళు రూ.125 కోట్ల ఫండ్ ఇచ్చినట్టు చివరకు ఏటా రూ.330 కోట్లు నష్టాలు చూపుతున్న ఎయిర్టెల్ కంపెనీ బీజేపీకి రూ.300 కోట్లు ఎలక్ట్రోల్ బాండ్లు చెల్లించినట్లు బయటపడిందన్నారు. దేశంలో బీజేపీతో పాటు అనేక పార్టీలు టీడీపీ, జనసేన,టీఎంసీలు కూడా అవినీతి బురదలో కూరుకుపోయాయన్నారు.దేశంలో అవినీతి లేని కళంకం లేని పార్టీలు ఏదైనా ఉందంటే అది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు గత నివేదికను ప్రవేశపెట్టారు.నారాయణరెడ్డి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సభ్యులు యల్లావుల రాములు, మేకల శ్రీనివాసరావు,ఎల్లాంల యాదగిరి, దూళిపాల ధనుంజయ నాయుడు, శ్రీనివాస్,పోకల వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## లెప్రసీ బిల్లులు చెల్లించాలని వైద్యాధికారికి వినతి

నవతెలంగాణ-మర్రిగూడ



ఆశాలకు లెప్రసీ సర్వే బిల్లులు చెల్లించాలని కోరుతూ శనివారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్స్ యూనియన్,సీఐటీయూ ఆధ్వర్యంలో వైద్యాధికారి ప్రణయ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ రెండేండ్లు గడుస్తున్నా నేటికీ సర్వే బిల్లులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఆశాలు సర్వే చేస్తున్న కారణంగా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా సర్వే చేసే సమయాన్ని కూడా మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకురాలు ఏర్పుల పద్మ, పగడాల బాలమణి,ఆంబోతురోజా తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్ల శిక్షణా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

మండలంలోని రామాజీపేటలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇనిస్టిట్యూట్ వారి సౌజన్యంతో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ శిక్షణ కేంద్రాన్ని గ్రామ మాజీ సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ ప్రారంభించారు. ఈ శిక్షణ కేంద్రంలో గ్రామంలోని 40 మంది మహిళలు టైలరింగ్, ఎంబ్రాయిడింగ్ లలో శిక్షణ పొందనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం నరేష్, మాజీ ఉప సర్పంచ్ మొగిలిపాక శంకర్, కో-ఆప్షన్ సభ్యులు కొక్కొండ యాదగిరి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుండె సిద్ధులు, పాల సంఘం చైర్మన్ జాగిల్లపురం ఆంజనేయులు, మాజీ చైర్మన్ కోల మల్లేష్, సంఘ బంధం అధ్యక్షురాలు మొగిలిపాక వాణి, వీబీకే తోల్పునూరి అనురాధ, కారోబార్ నమిలె నర్సింహులు, ట్రైనర్ సంధ్యారాణి, వనజ, సువర్ణ, లావణ్యశ్రీ, శ్రీధర్, ఉపేందర్, పాల్గొన్నారు.




## ఎన్‌సీసీతో భవిష్యత్ బంగారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్‌సీసీతో భవిష్యత్ బంగారంగా ఉంటుందని జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో శనివారం బాలుర జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు 2024-25 సంవత్సరానికి గాను పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన సెలెక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్‌సీసీ ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా 75 మంది విద్యార్థులకు శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 50 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ బెటాలియన్ వరంగల్ అధికారులు హవల్దార్ దినేష్ వర్ధర్, హవల్దార్ నిఖేశ్ కోల్టే, ఉపాధ్యాయులు కోటగిరి శేఖర్, మంద సోమరాజు, యోగేశ్వర్ రావు, హరనాథ్ రెడ్డి, ఖాజా అలీ, నవీన్, మురళి, రవి, వేణు, విజయలక్ష్మి, లక్ష్మమ్మ, స్వర్ణలత, మీరా, కవిత, దుర్గమ్మ, కాడెట్లు వినిల్, అఖిల , శ్రుతి పాల్గొన్నారు.

## అత్తపై కోడలు దాడి

- పరిస్థితి విషమించి అత్త మృతి

నవతెలంగాణ -వలిగొండరూరల్

భూ వివాదంలో అత్తపై కోడలు దాడిచేసిన ఘటనలో తీవ్రంగా గాయపడిన అత్త చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మండలంలోని ఎం. తుర్కపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. శనివారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఎం. తుర్కపల్లి గ్రామానికి చెందిన బద్దం యాదమ్మ(70) తన పెద్దకోడలు బద్దం స్వరూప, ఆమె కుమారుడు మంగళవారం భూమి విషయంలో గొడవకు దిగి కర్రతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. తీవ్ర గాయాలతో ఉన్న బద్ధం యాదమ్మను అదే రోజుచికిత్స నిమిత్తం మోత్కూర్ ఓ ప్రైవేటు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు మృతురాలి చిన్న కుమారుడు బద్దం మల్లారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై మహేందర్ లాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE: AT NALGONDA**
**O.S.No.50 OF 2024**

Between:-
Nune Buggamma, W/o Sanjeeva & D/o late Bandla Ramulu, Age: 50 yrs, Occ: House-wife, R/o H.No.1-20, Vattimarthy (V), Chityal Mandal, Nalgonda District. ....Plaintiff

V/s

1) Tahsildar, Kanagal Mandal, Nalgonda District.
2) Whom so ever it may concern. ....Defendants

To,
Whom so ever it may concern

**NOTICE**

Take notice that the above named Plaintiff filed said suit for passing of Decree by declaring her status as "sole legal heir" of her deceased-mother late Smt.Bandla Mallamma, W/o late Ramulu, R/o G-Yadavalli Village, Kanagal Mandal,Nalgonda District, who died on 02-12-2018, and said suit is posted to 10-04-2024 for appearance of the person(s), who is/are having interest in the subject matter.Therefore, the interested person/s and also the person/s who is/are having objection in granting said relief by the Hon'ble Court, are hereby directed to appear before the Hon'ble Court on 10-04-2024 at 10.30 a.m., either in person or through your Advocate, failing which, the case will be decided according to law.

//BY ORDER OF THE COURT//
Sd/-
**CHOKKALLA NAGA RAJU** B.Com;LL.B.,
**T.Yadagiri**, B.A;LL.B.,
**Edukulla Sathyanarayana**, B.A;LL.B.,
Advocates;H.No.8-1-525 (Plot No.30) Padmavathi Colony, Nalgonda,Cell:9885995090 & 9912162662.

Nalgonda,
Dt.17-03-2024.

## చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్, వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను శనివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల రామకృష్ణ, కపుల్స్ అధ్యక్షులు గుండా నరేందర్, కార్యదర్శి వీరవల్లి రఘునాథ్, కోశాధికారి బచ్చు శ్రీనివాసులు, చాప్టర్ ప్రెసిడెంట్ గుండా గోపి, జోన్ చైర్మన్ పాలవరపు వెంకట శ్రీనివాసులు, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, డీపీసీ శివకోటి ఆంజనేయులు, ఉప్పల వెంకటరమణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బ్రహ్మదేవర రామ్మోహన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీర్లపాటి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## శివాజి నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన నోముల భగత్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

పెద్దవూర మండలం పొట్టివాని తాండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ముడావత్ శివాజీనాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణిం చడంతో పైలాన్‌కాలనీ లోని వారి నివాసానికి నాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్ వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు జటావత్ రవినాయక్, పిడిగంనాగయ్య, శ్రీకర్‌నాయక్,శంకర్‌నాయక్,జటావత్ రమేష్‌నాయక్, హరి, హరికృష్ణ, కిషన్‌నాయక్, వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

## సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం

నవతెలంగాణ-డిండి

సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం అని ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడపాలా జంగారెడ్డి అన్నారు. శనివారం డీ న్యూస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్నిఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, అడపాల తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, శశిధర్ రెడ్డి , డాక్టర్ రాధాకృష్ణమూర్తి, ప్రసాద్, రామచంద్రయ్య, అంజయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ద్వారా పేదలకు న్యాయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయటం వలన పేద రెడ్డి కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని మిర్యాలగూడ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు అనుముల మధుసూదన్‌రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని రెడ్డి సంక్షేమసంఘం కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో రెడ్డిసంఘాల ఆధ్వర్యంలో 2017లోనే హైదరాబాదులో నిర్వహించిన సమర భేరిలో సభలోనే కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.నిరుపేద రెడ్డిలకు రెడ్డి కార్పొరేషన్ వలన న్యాయం జరుగుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు.కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తెలంగాణ క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాప చెన్నారెడ్డి గార్లపాటి శ్రీరామ్‌రెడ్డి, నామిరెడ్డి రమేశ్‌రెడ్డి, ఎన్.నర్సింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎర్రమాద వెంకట్‌రెడ్డి ,విజయేందర్‌రెడ్డి, ఎస్.వెంకట్‌రెడ్డి, ఎరసాని నర్సింహారెడ్డి పాల్గొన్నారు.


## పొట్టి శ్రీరాములుకు నివాళులు

నవతెలంగాణ-మునగాల

అమరజీవి పొట్టి శ్రీరాములు123వ జయంతిని శనివారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చబండ, ఎంపీడీఓ కార్యా లయాల్లోని విగ్రహాలకు పలువురు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ వంగవేటి వెంకటగురు మూర్తి,వాసవి క్లబ్ మండల అధ్యక్షులు మణి కంఠకుమార్, ఆర్యవైశ్యపెద్దలు పీవీడీ.ప్రసాద్, చిల్లంచర్ల ప్రభాకర్, పిచ్చయ్య, చిల్లంచర్ల శ్రీనివాస్, మంగేష్, శ్రీనివాస్,చక్క కిషోర్, బ్రాహ్మదేవర అఖిల్,సతీష్, పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్య

నవతెలంగాణ -మోత్కూర్



పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన నేవూరి మహిపాల్‌రెడ్డి (24) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మహిపాల్‌రెడ్డికి ఫిట్స్ ఉండటంతో మనస్థాపం చెంది శుక్రవారం పురుగుల మందు తాగడంతో చికిత్స కోసం హైదరాబాద్ గాంధీఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మహిపాల్ రెడ్డి శనివారం మృతి చెందాడు. మృతుని మేనమామ రాజిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.